RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,235 | పేజీలు -12 | ఆదివారం - 20 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!




- బ్రిక్స్ సదస్సు నిర్వహణలో భారత దౌత్యంపై డైరెక్షన్ ప్రత్యేక నివేదిక
- పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించడంతో భారత వాదనలకు లభించిన మద్దతు
- క్వాడ్‌లో ఉంటూనే బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు 'డైరెక్షన్' ప్రస్తావన
- అమెరికాతో సంబంధాలు కొనసాగిస్తూ రష్యాతో భాగస్వామ్యం కీలకమని వ్యాఖ్య

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి




- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అన్న కిషన్ రెడ్డి
- గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు




## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

### ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోంది

- ★ తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం
- ★ ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే
- ★ విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం



హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై మిగతా 2 లో




## రూ.20 వేల కోట్ల ప్యాకేజ్ ప్రకటించాలి

- ఎల్‌నినో ఉపశమన చర్యలకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలి
- శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం
- వేసవిని మించి విద్యుత్ వినియోగమున్నా అవసరాలు తీరుస్తున్నాం
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో

## విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం'.. 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ

### లబ్ధిదారులకు ఆస్తి హక్కు పత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

- విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
- పేద ఇళ్ల కోసం 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ
- పట్టాలు అందించి ర్యాంప్ వాక్‌తో అలరించిన సీఎం చంద్రబాబు
- పంపిణీ చేసిన ఆస్తుల విలువ రూ.8,874 కోట్లు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాది నిరుపేద కుటుంబాలకు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల పట్టాలను మిగతా 2 లో

# రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

### ఎల్‌నినో ఉపశమన చర్యలకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలి

- శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం
- వేసవిని మించి విద్యుత్ వినియోగమున్నా అవసరాలు తీరుస్తున్నాం
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 25% లోటు వర్షపాతం నమోదైంది. గత ఏడాది 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కాగా... మిగతా 2 లో




## గత ప్రభుత్వ అసమర్థత వల్లే కాళేశ్వరం కూలింది

- రైతుల కష్టాలకు భారాస వైఫల్యమే కారణం
- వచ్చే వర్షాకాలం నాటికి మూడు బ్యారేజీలకు మరమ్మతులు పూర్తి
- తాగునీటికి తొలి ప్రాధాన్యం
- ఎల్‌నినోపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించండి

### రాష్ట్రవ్యాప్తంగా 513 మండలాల్లో కరవు ఛాయలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా




- ★ సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ★ పంట నష్టాన్ని నివారించి, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని సూచన

అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి, అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడా పంట నష్టం జరగకుండా, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కరవు పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, మిగతా 2 లో


## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

### 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ

- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన



ఢిల్లీ: దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని మిగతా 2 లో




## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

- హుబ్బళ్లి పర్యటనలో అస్వస్థతకు గురైన అమిత్ షా
- మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గైర్హాజరు
- వైద్యుల సూచన మేరకు హోటల్‌లోనే విశ్రాంతి
- ఆయన స్థానంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

న్యూఢిల్లీ: న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది. అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది. ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది. అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది. వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.

# కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

ఢిల్లీ: కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్‌ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్‌ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్‌ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

# మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

అమరావతి: కడప జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ను కడప బైపాస్‌తో అనుసంధానించే నూతన రహదారి నిర్మాణ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు మంజూరుతో పాటు రూ. 304.44 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర రహదారులు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధానమంత్రి మోదీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర మౌలిక వసతుల కల్పనకు, పారిశ్రామిక పురోగతికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో (ఎజ×జ) కొప్పర్తి అత్యంత కీలకమైన నోడ్‌గా ఉందన్న ఆయన... కొత్తగా నిర్మించే అనుసంధాన రహదారి అందుబాటులోకి వస్తే పారిశ్రామిక సరుకు రవాణా మరింత వేగవంతం, సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఫలితంగా రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడటంతో పాటు, భారీ స్థాయిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వాణిజ్య కార్యకలాపాలు పెరిగి రాయలసీమ ముఖచిత్రం మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం'.. లబ్ధిదారులకు ఆస్తి హక్కు పత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాది నిరుపేద కుటుంబాలకు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల పట్టాలను (ఆస్తి హక్కు పత్రాలు) ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని 28,445 కుటుంబాలకు వారి సొంతింటి కల సాకారమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఇళ్ల స్థలాల కోసం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించింది. ఈ క్రమబద్ధీకరించిన స్థలాలకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందించారు. పంపిణీ చేసిన ఈ ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.8,874 కోట్లు ఉంటుందని అంచనా. ఈ కార్యక్రమం నగరంలో పండగ వాతావరణాన్ని తలపించింది. అంతకుముందు, ఇవాళ విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. పట్టాల పంపిణీ కార్యక్రమం అనంతరం చంద్రబాబు లబ్ధిదారులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ ఆయన లబ్ధిదారులను, సభకు హాజరైన వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాటు పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు. దశాబ్దాలుగా ఉన్న తమ సమస్యకు పరిష్కారం లభించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# పాక్ కదలికలపై ఇక 24 గంటల నిఘా.. ఈఓఎస్-05తో మారనున్న పరిస్థితులు?

ఢిల్లీ: భారత్ అంతరిక్ష రంగంలో మరో కీలక అడుగు వేసింది. భూస్థిర కక్ష్యలోకి పంపిన ఈఓఎస్-05 ఉపగ్రహం దేశానికి నిరంతర నిఘా సామర్థ్యాన్ని అందించనుందని 'ద డిప్లొమాట్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సంక్షోభ సమయంలో పాకిస్థాన్ నౌకలు, విమానాలు, వ్యూహాత్మక వనరులు, సైనిక బలగాల కదలికలను ఎప్పటికప్పుడు గమనించే అవకాశం భారత్‌కు లభించనుందని తెలిపింది. సెప్టెంబర్ 4న జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ఈఓఎస్-05ను భూస్థిర కక్ష్యలోకి చేర్చింది. భూమికి దాదాపు 34,900 నుంచి 35,900 కిలోమీటర్ల ఎత్తులో ఉండే ఈ కక్ష్యతో భారత ఉపఖండంపై నిరంతర నిఘా కొనసాగించవచ్చు. ఈ ఉపగ్రహం ద్వారా దేశానికి వ్యూహాత్మక సమాచారాన్ని అందించే తొలి ప్రత్యేక ఇమేజింగ్ ఉపగ్రహంగా ఈఓఎస్-05 నిలుస్తుందని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. భారత్ ఇప్పటికే పలు నిఘా ఉపగ్రహాలను దిగువ భూకక్ష్యలో ఉపయోగిస్తోంది. ఇవి అత్యంత స్పష్టమైన చిత్రాలను అందిస్తాయి. అయితే అవి భూమి చుట్టూ వేగంగా తిరుగుతుండటంతో ఒక ప్రాంతాన్ని నిరంతరం గమనించడం సాధ్యం కాదు. ఈఓఎస్-05 విషయంలో ఈ పరిమితి తగ్గనుంది. సైనిక కదలికలను నిరంతరం గమనించడం వల్ల లక్ష్యాన్ని గుర్తించిన తర్వాత దానిపై చర్య తీసుకునే సమయం తగ్గుతుందని నివేదిక తెలిపింది. కచ్చితమైన దాడులకు క్షిపణుల సామర్థ్యంతో పాటు లక్ష్యం ఎక్కడుందన్న తాజా సమాచారం కూడా కీలకమేనని పేర్కొంది. ఇదే సమయంలో భారత్ తన అంతరిక్ష నిఘా వ్యవస్థను మరింత విస్తరించే ప్రణాళికలో ఉంది. 2024లో కేంద్ర భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ 52 రక్షణ ఉపగ్రహాలను ప్రయోగించే స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్-3 కార్యక్రమానికి ఆమోదం తెలిపింది. వీటిలో 21 ఉపగ్రహాలను ఇస్రో, 31 ఉపగ్రహాలను ప్రైవేటు రంగం అభివృద్ధి చేయనున్నాయి.

# వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించండి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ-ఉద్యాన పంటల పరిస్థితి, రైతుల ఇబ్బందులు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై శనివారం తన క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వర్షపాతం, పంటల సాగు, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, ఉపగ్రహ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి ఆరు కీలక అంశాలను సమగ్రంగా విశ్లేషించి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

513 మండలాల్లో కరవు ఛాయలు

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటిలో 268 మండలాల్లో తీవ్రమైన వర్షాభావం, 245 మండలాల్లో మోస్తరు వర్షాభావం నెలకొందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు పంట, దిగుబడి నష్టాన్ని అంచనా వేస్తాయని చెప్పారు. ఈ నివేదికలను కలెక్టర్లు సెప్టెంబర్ 24లోగా రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సెప్టెంబర్ 29న జరిగే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనలను పరిశీలించి, తుది జాబితాను సిద్ధం చేస్తామని అధికారులు వెల్లడించారు.

### ఉద్యాన పంటల రక్షణ, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత

వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల ఉద్యాన పంటలు ప్రమాదంలో ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంటలు 'హై రిస్క్' కేటగిరీలో ఉన్నాయని, సుమారు 17,916 హెక్టార్లలో నారింజ, బత్తాయి, మామిడి, మిరప, ఉల్లి వంటి పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉద్యాన పంటలను కాపాడేందుకు ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వైపు రైతులను ప్రోత్సహించాలని నిర్దేశించారు. ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రైతులకు అందుబాటులోకి తేవడాన్ని ప్రశంసించారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి.. విశాఖకు కార్యాచరణ

రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బోర్లపై ఆధారపడిన ప్రాంతాల్లో అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం నగరంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పక్కా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో తక్షణమే అత్యవసర సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా పనులను వేగవంతం చేయాలన్నారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లను యుద్ధప్రాతిపదికన నింపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ ప్యాకేజీ-8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం విశాఖ నగరానికి మరో రెండు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు.

# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

ఢిల్లీ: దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐ+టూ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

# నా జీవితం ధన్యమైంది.. ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను

## విశాఖలో చంద్రబాబు ఎమోషనల్

అమరావతి: విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

### మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు

ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు. విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి యూరప్ పర్యటనకు జగన్.. షరతులతో సీబీఐ కోర్టు అనుమతి

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన విదేశీ పర్యటనకు హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. కుటుంబ సమేతంగా యూరప్‌లోని తన కుమార్తెల వద్దకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, 15 రోజుల పర్యటనకు సమ్మతి తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం... అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30వ తేదీల మధ్య 15 రోజుల వ్యవధిలో జగన్ యూరప్ పర్యటనను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే పర్యటనకు బయల్దేరే ముందు సమగ్ర ప్రయాణ ప్రణాళికను కోర్టుకు, సీబీఐ అధికారులకు సమర్పించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. విదేశీ పర్యటనలో అందుబాటులో ఉండే ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలను దర్యాప్తు సంస్థకు తప్పనిసరిగా అందించాలని కోర్టు కీలక షరతులు విధించింది.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

మొదటి పేజి తరువాయి

వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

# ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

# గత ప్రభుత్వ అసమర్థత వల్లే కాళేశ్వరం కూలింది

హైదరాబాద్: వచ్చే వర్షాకాలం నాటికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఎల్‌నినో నేపథ్యంలో ప్రభుత్వం తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తోందని.. ఆ తర్వాత ప్రాజెక్టుల్లో నిల్వలు, ఇతర అవసరాలు పరిగణనలోకి తీసుకుని సాగుకు నీరు అందిస్తామని ప్రకటించారు. నాటి భారాస ప్రభుత్వ వైఫల్యమే రైతుల కష్టాలకు కారణమని, పదేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు చేపట్టినా ఒక్కటీ ఉపయోగంలోకి రాలేదన్నారు. ఎల్‌నినోపై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "పదేళ్లు పరిపాలించిన భారాస ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. చరిత్రలోనే అతిపెద్ద తప్పిదం తుమ్మిడిహెట్టికి రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత ప్రాజెక్టు నిర్మాణాన్ని అక్కడ నుంచి మేడిగడ్డకు మార్చడం. ఫలితంగా రూ.34 వేల కోట్లతో పూర్తయ్యే దానికి రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టారు. ఈ ప్రాజెక్టుల పునాదులను నిపుణుల కమిటీ పరిశీలించి అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించింది. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల పునాదులూ నిర్మించారని తేలింది. అందుకే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి మరమ్మతులు చేసే బాధ్యతను ఐఐటీ బాంబేకు అప్పగించాం. తుమ్మిడిహెట్టితోపాటు పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, కొడంగల్ ఎత్తిపోతలు, దేవాదుల తదితర ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తిచేస్తాం. 48.58 లక్షల ఎకరాల ఆయకట్టు, తాగునీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వచ్చే ఏడాది జులై వరకు తాగునీటి అవసరాలు పరిగణనలోకి తీసుకుంటున్నాం. నదుల్లో ప్రవాహం ఉన్నప్పటికీ, ఆ నీటిని దిగువకు వదిలేస్తున్నారంటూ భారాస నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధం. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కులపై మరింత బలంగా వాదనలు వినిపిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే గోదావరిలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 2025-26లో 340 టీఎంసీలు, కృష్ణాలో 2024-25లో 286 టీఎంసీలు వినియోగించాం. ఈ ఏడాది జూన్ 1 నుంచి శ్రీశైలంలో ఏపీ 52 టీఎంసీలు తీసుకుంటే, తెలంగాణ 84 టీఎంసీలు... నాగార్జునసాగర్‌లో ఏపీ 17.2 టీఎంసీలు తీసుకుంటే.. తెలంగాణ 23.6 టీఎంసీలు తీసుకుంది" అని ఉత్తమ్ తెలిపారు.

# రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

హైదరాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 25% లోటు వర్షపాతం నమోదైంది. గత ఏడాది 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కాగా... ఈసారి అది 1.23 కోట్ల ఎకరాలకు తగ్గింది. జలాశయాల్లో నీరు కూడా తక్కువగా ఉంది. విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో ఉపశమన చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలి. ఎల్‌నినో పరిస్థితులను క్షేత్రస్థాయిలో అంచనా వేసేందుకు నిపుణుల బృందాన్ని రాష్ట్రానికి పంపించాలి' అని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎల్‌నినో ప్రభావంపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరిగింది. చివరగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. కేంద్రం సహాయాన్ని కోరుతూ ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా... దానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు పలికినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. భట్టి మాట్లాడుతూ... రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని విన్నవించారు. వీబీ జీరాంజీ కింద అదనంగా పనిదినాలు కల్పించాలని, కూరగాయల సాగుకు ఆర్థికంగా సహాయం అందించాలని, అదనంగా 1,500 మెగావాట్ల విద్యుత్‌ను కేటాయించాలని, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద తగిన సహాయం మంజూరు చేయాలని ఆయన కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే 2026 ఏప్రిల్ నుంచే వ్యవసాయ వర్సిటీతో సమీక్షలు నిర్వహించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. 27 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి.. సూచనలు ఇచ్చామన్నారు. వచ్చే ఏడాది వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని అంచనాలు ఉన్నందున... తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 808 టీఎంసీల సామర్థ్యానికి ఇప్పుడు 465 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. 35 జలాశయాల్లో నీటిమట్టాన్ని రోజూ పర్యవేక్షిస్తున్నామని, సింగూరుపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. సింగూరులో 12 టీఎంసీలకు 4.45 టీఎంసీలే ఉందని, ఈ నీరు 75 రోజులకే సరిపోతుందని పేర్కొన్నారు. వర్షపాతం లోటు.. విద్యుత్‌పై తీవ్రప్రభావం చూపుతోందని, వర్షం లేక ఉక్కపోత కొనసాగితే.. విద్యుత్ వినియోగం పెరుగుతుందని చెప్పారు. అటు మోటార్లు.. ఇటు ఇళ్లలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్నాయని, సెప్టెంబరు 9న విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,543 మెగావాట్లకు చేరుకుందని, గత ఏడాది అదేరోజు కంటే 4 వేల మెగావాట్లు అదనమన్నారు. ఇంత డిమాండ్ ఉన్నా.. రైతులకు, గృహావసరాలకు, పరిశ్రమలకు సరఫరా కొనసాగిస్తున్నామన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# ఆదిలాబాద్‌లో విమానం నమూనాపై వినాయకుడి ఊరేగింపు!

**ఆదిలాబాద్‌కు విమానాశ్రయం మంజూరైనందుకు వినూత్నంగా విమానం నమూనాపై గణనాథుడి శోభాయాత్ర.**

**ఎమ్మెల్యే పాయల్ శంకర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిమజ్జనం.**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19** : ఆదిలాబాద్: ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇటీవల జిల్లాకు ఎయిర్పోర్ట్ మంజూరు కావడాన్నీ హర్షిస్తూ ప్రధాని మోడీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విమానంపై గణేష్ నిమర్జనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన విమానం నమూనా పై గణేష్ విగ్రహాన్ని ఉంచి నిమజ్జన శోభాయాత్ర చేపట్టారు. ఈ వినూత్న శోభాయాత్రను చూడడానికి ప్రజలు ఆసక్తి చూపారు

## హక్కుల పరిరక్షణకు సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం..



**అదిలాబాద్ జిల్లా ఉట్నూర్, సెప్టెంబర్ 19 ( లోకల్ గైడ్):** ఏజెన్సీ, షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గిరిజన యువత ఉద్యోగ హక్కులను పరిరక్షించడంతో పాటు పోలీస్ నియామకాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఖానాపూర్ శాసనసభ్యులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వైరా ఎమ్మెల్యే రాందాస్ మాలోత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రధానంగా గిరిజన యువత ఉద్యోగ హక్కుల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానిక గిరిజన యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో గతంలో అమల్లో ఉన్న 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునరుద్ధరించి, 2026 పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లోనూ అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. గతంలో అమల్లో ఉన్న +.ా.వీం.చీశ.109, తేదీ 17.06.1988 మరియు గెజిట్ నోటిఫికేషన్ చీశ.49, తేదీ 10.05.2018 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానిక గిరిజనులకు కల్పించిన 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునఃపరిశీలించి అమలు చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విజ్ఞప్తి చేశారు. 2022లో జరిగిన సివిల్ కానిస్టేబుల్ నియామకాల్లోనూ ఈ ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏజెన్సీ ప్రాంతాల స్థానిక గిరిజనులకు ఉద్యోగ అవకాశాల్లో కల్పించిన ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని, తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంత గిరిజన యువతకు కూడా ఉద్యోగాల్లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత పోలీస్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన స్థానిక గిరిజన యువతకు 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఆయా ప్రాంతాల ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ వినతిపత్రంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించి, ఏజెన్సీ ప్రాంతాల స్థానిక గిరిజన యువత ఉద్యోగ హక్కుల అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్‌కు హాజరైన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 (భైంసా)** : శ్రీ రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ శ్రీ మోహన్‌రావు పాటిల్ గారు ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన ఆహారం, మంచి సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు. రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్‌కు హాజరైన ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ శ్రీ రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ శ్రీ మోహన్‌రావు పాటిల్ గారు ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్‌ను సందర్శించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన ఆహారం, మంచి సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్‌లో మోక్ష కర్ర గణపతిని దర్శించుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్



**ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 (భైంసా)** : లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన మోక్ష కర్ర గణపతిని ప్రజా ట్రస్ట్ చైర్మన్ శ్రీ భోస్లే మోహన్‌రావు పాటిల్ గారు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అబ్దుల్లాపూర్ గ్రామం మరింత అభివృద్ధి చెందాలని గణపతి స్వామిని ప్రార్థించారు. గ్రామస్తులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలో గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐక్యంగా నిర్వహిస్తున్న తీరును ఆయన అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోజన్న, మాజీ సర్పంచ్లు రమణారెడ్డి, సత్యం, కనకాపూర్ మా జి సర్పంచ్ ముత్యం గార్లతో పాటు గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## పార్కు స్థలం లో ఎంజీ కార్ల పార్కింగ్...



గండిపేట, సెప్టెంబర్ (లోకల్ గైడ్): మణికొండలో ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన పార్కు స్థలం లో ఎంజీ మోటార్స్‌కు చెందిన కార్లను పెద్ద సంఖ్యలో నిలిపివేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ స్థలం కార్ల పార్కింగ్‌గా వినియోగిస్తున్న దృశ్యాలు స్థానికుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.ప్రజల అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్రైవేట్ సంస్థకు పార్కింగ్ కోసం ఉపయోగించేందుకు అనుమతి ఉందా? ఉంటే ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారు? అనే అంశాలపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలమా లేదా? పార్కింగ్‌కు అనుమతులు ఉన్నాయా? అనే విషయాలను స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా వినియోగిస్తుంటే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరు దశాబ్దాలకు పైగా పూజలు..

**నిమజ్జనం చేయకుండా భద్రపరిచి, ఏటా పునః ప్రతిష్ఠించే అరుదైన సంప్రదాయన్ని**



**అదిలాబాద్ జిల్లా భైంసా, సెప్టెంబర్ 19(లోకల్ గైడ్) :** ఆరు దశాబ్దాలకు పైగా పూజలు చేసిన అనం తరం నిమజ్జనంచేయకుండా భద్రపరిచి, ఏటా పునఃప్రతిష్ఠించే అరుదైన సంప్రదాయం తానూర్ మండలంలోని భోసి గ్రామంలోని వరసిద్ధి వినాయకుడి ప్రత్యేకత. 1963 నుంచి నేటి వరకు భోసి గ్రామస్థులు ఒకే కర్ర వినాయకుడిని ప్రతిష్టిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఏటా వినాయక చవితి సందర్భంగా ఆ గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, గ్రామమంతా ఒక్క టై నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు. యువకులు, వృద్ధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో భాగస్వాములవుతారు. తరాలు మారినా కాలం గడిచినా గణనాథుడికి గ్రామస్థుల కున్న భక్తి మాత్రం చెక్కు చెదరడం లేదు. నిమజ్జనం చేయని అరుదైన సంప్రదాయం..! సాధారణంగా వినాయక నవరాత్రులు ముగిసిన అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అయితే భోసి గ్రామంలో మాత్రం ఇందుకు భిన్నమైన సంప్రదాయం కొనసాగుతోంది. ఇక్కడి కర్ర వినాయకుడిని నిమజ్జనం చేయకుండా, ఉత్సవాల చివరి రోజున అంగరంగ వైభవంగా గ్రామంలో ఊరేగిస్తారు. అనంతరం వాగు నీటిని చల్లి ప్రత్యేక గదిలో భద్రపరుస్తారు. తిరిగి వచ్చే ఏడాది వినాయక చవితి సందర్భంగా అదే విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తారు. ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం భోసి గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది.

150 ప్రభుత్వ కొలువులు.. గణనాథుడిపై అచంచల విశ్వాసం

భోసి గ్రామంలో దాదాపు 150 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారనే విషయం ఇక్కడి ప్రజల్లో ప్రత్యేక చర్చకు కారణమవుతోంది. వరసిద్ధి వినాయకుడికి ఏటా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం, ఆయన ఆశీస్సులతోనే తమకు ప్రభుత్వ కొలువులు లభించాయని గ్రామస్థులు 63 యేళ్లుగా సంప్రదాయం ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు గణనాథుడిని దర్శించుకుని తమ ఆశయాలు నెరవేరాలని మొక్కులు


ఐకమత్యానికి ప్రతీకగా ఉత్సవాలు

వినాయక నవరాత్రులు భోసి గ్రామంలో భక్తితో పాటు ఐకమత్యాన్ని దాటిచెబుతు న్నా యి. వ్యక్తిగత విభేదాలు, వర్గపోరాటాలకు దూరంగా ఉంటూ గ్రామస్థులంతా సమష్టిగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క రూ తమ వంతు బాధ్యతను స్వీకరిస్తూ గణ నాథుడి సేవలో భాగస్వాములవుతున్నారు. భక్తి, క్రమశిక్షణ, పరస్పర సహకారంతో సాగుతున్న ఈ ఉత్సవాలు గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. అయితే ఈ భోసి వరసిద్ధి వినాయకుడి విశిష్టత గురించి తెలుసుకున్న భక్తులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతా లు, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఏటా పెరుగుతున్న భక్తుల రాకతో గ్రామంలో వినాయక నవ రా త్రులు ఆధ్యాత్మిక సందడిని నింపుతున్నాయి.

# 28 ప్యాకేజీకి రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయాలి

**పలుమార్లు అసెంబ్లీలో విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు**

**శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**అదిలాబాద్ జిల్లా ముధోల్, సెప్టెంబర్ 19 లోకల్ గైడ్ :** ముధోల్ నియోజకవర్గంలోని సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన 28 ప్యాకేజీ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, వాటి పూర్తికి ప్రభుత్వం తక్షణమే రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే 28 ప్యాకేజీ పనుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ పనులకు నిధులు కేటాయించాలని పలుమార్లు అసెంబ్లీలో విన్నవించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ముధోల్ నియోజకవర్గ రైతులు విలువైన భూములను కోల్పోయారని, అలాంటి రైతుల సాగునీటి అవసరాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. 28 ప్యాకేజీ పనుల పూర్తికి రూ.500 కోట్లు విడుదల చేస్తే అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేసి వేలాది మంది రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.2.20 కోట్లు

అదేవిధంగా పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ఇప్పటికే సుమారు రూ.80 కోట్ల నిధులు వెచ్చించి పనులు పూర్తి చేసినప్పటికీ, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ సరఫరా కోసం మరో రూ.2.20 కోట్ల నిధులు అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.తక్షణమే రూ.2.20 కోట్లు విడుదల చేసి విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకొస్తే సుమారు 5 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని శాసనసభ దృష్టికి తీసుకెళ్లారు. ముధోల్ నియోజకవర్గ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 28 ప్యాకేజీతో పాటు పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రభుత్వాన్ని కోరారు.

## శంషాబాద్ పల్ మాకుల గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

కల్వర్టును ఢీ కొట్టిన ఇన్నోవా కార్ నలుగురి మృతి.










**శంషాబాద్:సెప్టెంబర్19( లోకల్ గైడ్ ప్రతినిధి) :** శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామం వద్ద శనివారం ఉదయం 6 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు... మహబూబ్నగర్ జిల్లా,నవాబ్ పేట్ మండల్ మెట్టుగూడ తాండాకు చెందిన కేతావత్ లింబ్య (54) తన కుటుంబ సభ్యులతో కలిసి టీఎస్07జి జెడ్ 9333 నంబర్ గల ఎన్నోవా వాహనంలో స్వగ్రామం నుండి హైదరాబాదుకు బయలుదేరారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ పాలమాకుల గ్రామం వద్దకు రాగానే వేగంగా అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు ఐ యి పల్టీలు కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న కేతావత్ లింబ్య (54)తోపాటు కేతావత్ జాముని (45)కేతావత్ మన్సింగ్ (48)కేతావత్ వాసరామ్ (45) సంఘటన స్థలంలో మృతిచెందారు. కారు నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డాడు. విషయం తెలుసుకున్న వెంటనే శంషాబాద్ పోలీసుల సంఘటన చేరుకుని చికిత్స నిమిత్తం డ్రైవర్ను ఓ ప్రైవేటు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘట్నాసలంలో మృతి చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతివేగంగా అజాగ్రత్తగా కారు నడపడమే ఈ ప్రమాదాన్ని కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. వెంటనే ముత్తు వల్ల కుటుంబ సభ్యులకు బంధువులకు విషయాన్ని పోలీసులు చేరవేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

## చెక్కు డ్రాపై సూర్యతండాలో దుమారం!

**సర్పంచ్ సంతకం లేకుండానే రూ.20 వేల డ్రా చేశారన్న ఆరోపణలు..**

**సమగ్ర విచారణకు వార్డు సభ్యుల తీర్మానం**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం సూర్యతండ గ్రామపంచాయతీలో చెక్కు ద్వారా రూ.20 వేల నగదు డ్రా చేసిన వ్యవహారం వివాదానికి దారితీసింది. సర్పంచ్ సంతకం లేకుండానే చెక్కుపై సంతకం ఫోర్జరీ చేసి నగదు డ్రా చేశారంటూ వార్డు సభ్యులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై పంచాయతీలో చర్చ జరగడంతో పాటు, గత పాలకవర్గాల సమయంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. పంచాయతీ కార్యదర్శి సంతకం చేసిన చెక్కు సిబ్బందికి ఎలా చేరింది? సర్పంచ్ సంతకం లేకుండానే నగదు ఎలా డ్రా అయింది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వార్డు సభ్యులు కోరారు. గత, ప్రస్తుత పాలనలలో పంచాయతీ నిధుల వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, తప్పు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వివరణ ఇస్తూ.. తాను చెక్కుపై సంతకం చేయడం వాస్తవమేనని, సర్పంచ్ సంతకం చేయించుకుని జీతం తీసుకోవాలని సిబ్బందికి చెక్కు ఇచ్చినట్లు తెలిపారు. కాగా, సూర్యతండ సర్పంచ్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తన సంతకం లేకుండానే సంతకం ఫోర్జరీ చేసి నగదు డ్రా చేయడం బాధాకరమన్నారు. దీనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పోలీస్ కొలువుల్లో గిరిజన హక్కు!

**గిరిజన ప్రాంతాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కారేపల్లి మండల గిరిజనుల కృతజ్ఞతలు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** గిరిజన ప్రాంతాల్లోని స్థానిక యువతకు పోలీస్ ఉద్యోగ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, పలువురు గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. గిరిజన యువతకు ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన ప్రాంతాల ప్రత్యేక భౌగోళిక, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు. పోలీస్ శాఖలో స్థానిక యువతకు అవకాశాలు కల్పించడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు, స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న యువత పోలీస్ వ్యవస్థలో భాగస్వాములవుతారని తెలిపారు. 75 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గిరిజన యువత హక్కులు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వ స్థాయిలో నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. రాందాస్ నాయక్‌కు కారేపల్లి గిరిజనుల కృతజ్ఞతలు: గిరిజన యువత ఉద్యోగ హక్కుల కోసం ముఖ్యమంత్రిని కలిసి 75 శాతం రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు కారేపల్లి మండల గిరిజనులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హక్కుల కోసం పోరాడుతున్న ఎమ్మెల్యేకు తమ మద్దతు ఉంటుందని వారు పేర్కొన్నారు.

## వంగూరి వాచకం- నవరత్నాలు

1. ఏమి చేసి ఆపగలము
జారిన నోరు తెచ్చే ముప్పు
శాంతించాక తిరిగి వస్తుందా
క్రోధంలో కోసుకుంటే ముక్కు.

2.వేలు పోసి కొన్న చీరలు
బీరువాను మురిపించు
నీళ్లు పోసి పెంచిన పూలు
కొప్పున చేరి మెప్పించు.

3.పిల్లలు దేవుడు
చల్లని వారు
పిల్లలకు పెద్దలు
చెల్లనివారు.

4.చేజారిన దానికి
ఏల అయ్యేవు బేజారు
చేయబోయే దానికి
వేయాలి కదా రాదారి.

5.నిలిచి చూస్తే
నిష్ఫలం
కలిసి చేస్తే
సఫలం.

6.ఆందోళనతో
చేస్తే దోస్తీ
అదనంగా
వస్తుంది సుస్తీ.

7.రగిలించు
నీవైతే స్ఫూర్తి
గడియించు
అదే నీకు కీర్తి.

8.అవరోధం కారాదు
సుమా అవమానం
విజృంభిస్తే పొందేవు
విజేతవై సన్మానం.

9.ఎదురుగాలి వీస్తుందని
ఎగిరే పక్షులు ఆగిపోతాయా
ఎదుటివారు బలపడ్డారని
తిరిగే అభ్యర్థి దాగిపోతాడా.

వంగూరి గంగిరెడ్డి
షాద్ నగర్
9652286270



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## సరస్వతి కెనాల్‌కు నీటి విడుదల..

## శ్రీహరిరావు గారికి మామడ మండల రైతుల ఘన సన్మానం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19(నిర్మల్) :** సరస్వతి కెనాల్ ద్వారా సాగునీటిని విడుదల చేయడంలో ప్రత్యేక చొరవ తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం కృషి చేసిన నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు గారికి మామడ మండల రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మామడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో శ్రీహరిరావు గారి నివాసానికి చేరుకుని ఆయనను ఘనంగా సన్మానించారు. సాగునీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యను శ్రీహరిరావు గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సరస్వతి కెనాల్ ద్వారా నీరు విడుదలయ్యేలా కృషి చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. నీరు అందడంతో పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రైతుల సాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. రైతుల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించిన శ్రీహరిరావు గారికి ఈ సందర్భంగా రైతులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రైతుల కోసం చేసిన ఈ సేవను, కష్టకాలంలో అండగా నిలిచిన సహకారాన్ని ఎప్పటికీ మరిచిపోలేమని రైతులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతుల సమస్యల పరిష్కారానికి ఇదే విధంగా సహకరించాలని కోరారు.

## 40 మంది లబ్ధిదారులకు రూ.13.39 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన శ్రీహరిరావు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19(నిర్మల్) :** నిర్మల్: ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. నిర్మల్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 40 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13 లక్షల 39 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. వైద్య ఖర్చులు, అనారోగ్య సమస్యల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీహరిరావు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణరావు గారికి, కూచాడి శ్రీహరిరావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి శోభ యాత్రల ద్వారా ఆధ్యాత్మికం పరిమళిస్తుంది.కానీ..



**"ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** జైనథ్: గణపతి నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని జైనథ్ మండలంలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను మాజీ మంత్రి జోగు రామన్న సందర్శించారు.శనివారం డబుల్ బెడ్‌రూమ్ కాలనీ, కేసీఆర్ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వినాయక మండపాల నిర్వాహకులను అభినందించిన జోగు రామన్న, ప్రతి ఏటా ఇదే స్ఫూర్తితో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. ప్రజలంతా ఐకమత్యంతో పండుగలను జరుపుకుంటూ, గణనాథుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జోగు రామన్న గారు మాట్లాడుతూ గణపతి నవరాత్రులను స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు ఈ గణపతి శోభాయాత్ర ల ద్వారా ఆధ్యాత్మికం పరిమళిస్తుందని కొని ఆడారు... ఈ కార్యక్రమంలో సర్పన్ లింగారెడ్డి, గణేష్ యాదవ్,దుమ్మాలా దేవన్న,ఆడేళ్లు, బండి గణేష్, లచ్చ రెడ్డి, కొప్పుల దేవ్వాన్న, బద్దం దేవుళ్ళ సంజు, చిలుక దయాకర్ ఫ్అంప్త్ర, బద్దుల్ ఏంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి యువకుడి బాట్ బ్రో మోసంపై బాధితుల గగ్గోలు

అధిక లాభాల ఆశ చూపి పెట్టుబడులు.. కోట్లలో నష్టం జరిగిందని ఆరోపణలు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** అధిక వడ్డీలు, భారీ లాభాల ఆశ చూపి దుబాయ్ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు చెప్పబడిన 'బాట్ బ్రో' పెట్టుబడి వేదికలో డబ్బులు పెట్టించిన వ్యవహారం కారేపల్లి, ఖమ్మం ప్రాంతాల్లో కలకలం రేపుతోంది. తమ వద్ద నుంచి భారీ మొత్తాల్లో పెట్టుబడులు సేకరించి సంస్థ కార్యకలాపాలు నిలిచిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు గతంలో కారేపల్లికి చెందిన ఓ యువకుడితో పాటు మరో ముగ్గురిని ఖమ్మం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వారు పేర్కొన్నారు. సుమారు మూడు నెలల అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన యువకుడు ప్రస్తుతం బయట తిరుగుతున్నాడని బాధితులు వాపోతున్నారు. నెలకు పెట్టుబడిపై అధిక రాబడి వస్తుందని, అవసరమైనప్పుడు పెట్టుబడిని వెనక్కి తీసుకోవచ్చని నమ్మబలికారని బాధితులు చెబుతున్నారు. ప్రారంభంలో కొంతకాలం రాబడులు చెల్లించడంతో నమ్మకం పెరిగి పలువురు మరింత మొత్తాలను పెట్టుబడిగా పెట్టారని, వారి ద్వారా బంధువులు, స్నేహితులు కూడా పెట్టుబడులు పెట్టారని తెలిపారు. అనంతరం చెల్లింపులు నిలిచిపోవడంతో తమ డబ్బులు చిక్కుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం పట్టణంతో పాటు రఘునాథపాలెం, కొత్తగూడెం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ఈ వ్యవహారంలో నష్టపోయినట్లు బాధితులు చెబుతున్నారు. కొందరు అప్పులు చేసి, ఆస్తులు తాకట్టు పెట్టి పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొన్నారు. డబ్బుల తిరిగి చెల్లింపుపై గతంలో బాధితులతో ఒప్పందం కుదిరినప్పటికీ, హామీ ఇచ్చిన గడువు ముగిసినా చెల్లింపులు జరగలేదని వారు ఆరోపిస్తున్నారు. అలాగే పెట్టుబడుల ద్వారా ఆస్తులు కొనుగోలు చేసినట్లు తమకు సమాచారం ఉందని బాధితులు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి, తమ పెట్టుబడులను తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్19 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఆకుల నర్సయ్య కుటుంబాన్ని, అలాగే గుడుగుల కొమురయ్య కుటుంబాన్ని ఐతరాజ్‌పల్లి గ్రామంలోని మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి స్ చైర్మన్ సందీప్ రావు,బోయిని రాజమల్లు, సర్పంచ్ గొడుగుల సతీష్, డికొండ భూమేష్,చొప్పరి అంజన్న,మాజీ కౌన్సిలర్ సంపత్,ఆకుల రాజయ్య,బి ర స్ నాయకులు ఉన్నారు.

## వినాయక నిమజ్జనానికి పరిశీలిస్తున్న



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పెద్ద చెరువు పూసాలలోని రెండు చెరువులను శాస్త్ర నగర్ లోని చెరువును సందర్శించి. మున్సిపల్ సిబ్బందిచె చెరువుల దగ్గర పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని చెట్లను పొదలను తీసివేయాలని ఈ కార్యక్రమం మనందరి బాధ్యత అని కమిషనర్ ని కోరిన మున్సిపల్ కౌన్సిల్ బృందం ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిల్ సభ్యులు,స్వరూప శేఖర్, రాజమల్లు, సమత కుమార్, శోభ శ్రీనివాస్, సాయికుమార్, వరప్రదీప్, రాజు, ప్రభాకర్, శంకరమ్మ ఓదేలు, శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, పద్మ అబ్బయ్య గౌడ్, మంజుల రవీందర్, మున్సిపల్ కమిషనర్ రమేష్ సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ మున్సిపల్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## రేగడి చిల్కమర్రికి ఆర్టీసీ బస్సు సేవలు రద్దుతో విద్యార్థుల చదువులకు తీవ్ర ఇబ్బందులు..

ప్రజలు,రోగులు,దినసరి కూలీలు,వృద్ధులు,వికలాంగులు, మహిళలు,ఎంతో ప్రయాణ అవస్థలు..

ప్రభుత్వ ప్రజా సంక్షేమ సంకల్పానికి విరుద్ధంగా ఆర్టీసీ రవాణ సౌకర్యాలు...

గత రెండు నెలల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆయా గ్రామాల ప్రజలు....




**లోకల్ గైడ్ న్యూస్ 19 కొందుర్గ్:** ఎన్నో ఏళ్లుగా రేగడి చిల్కమర్రి బస్సు పేరుతో ఆర్టీసీ అనంతమైన ప్రయాణ సౌకర్యాలను కల్పించింది కానీ గడచిన రెండు నెలలుగా తన సేవలను రద్దు చేసి ప్రజా ప్రయాణ ఇబ్బందులకు తెరలేపింది, రోడ్ బ్రిడ్జి నిర్మాణం పేరుతో గత రెండు నెలలుగా పూర్తి ప్రయాణ సేవలు రద్దుచేసి విద్యార్థుల చదువులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుంది ఉదయం ఎంతో ఉత్సాహంగా బయలుదేరిన విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు చదువుల నిమిత్తం వెళ్ళే ,ప్రయాణ సౌకర్యాలకు లేక ,ఎంతో ప్రయాస పడుతూ ,ప్రవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ఉచితంగా వెళ్లాల్సిన విద్యార్థులు రోజుకు వంద రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతూ తల్లి దండ్రులపై అదనపు భారం మోపుతున్నారు. మరి కొంత మంది విద్యార్థులు సరైన రవాణ సేవలు లేకపోవటంతో చదువుకు దూరం గా తమ ఇంటివద్దనే కాలక్షేపం చేస్తున్నారు, ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం కేటాయించిన ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళాలు సమీత ప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్తూ వారి జీవన ప్రమాణాలు ఎంతో సులభతరం చేసు కుంటూ ప్రయాణాన్ని సాగించే వారు. నాడు ఆర్టీసీ కి అత్యధిక గ్రామాలకు సేవలందించే ఆర్టీసీ నేడు తీవ్ర ఇబ్బందులను గురిచేస్తుంది ,1984 న డా.మర్రి చెన్నారెడ్డి గారిచే ప్రారంభమైన రేగడిచిలకమర్రి బస్సు సేవలు షాద్ నగర్ బస్సు డిపోకు మంచి లాభాలను సమకూర్చింది. షాద్ నగర్,ఎలికట్ట , మొగిలిగిద్ద, శ్రీరంగాపూర్, రామచంద్ర పూర్, మహాదేవపూర్, బైరశీపల్లి, ఉత్తరాసుపల్లి,,టేకులపల్లి ,చుక్కమెట్టు, ముట్పూర్ , రేగడి చిల్కమర్రి, గ్రామాలకు, రవాణ సేవలు అందించింది. కానీ మహాదేవపూర్ నుండి రేగడి చిలమర్రి వరకు 8 రకాల రోడ్ నిర్మాణ బ్రిడ్జిల పనులు సాగుతున్న నిర్మాణ కాంట్రాక్టర్ మాత్రం ప్రత్యమ్నాయ రావాణ మార్గాన్ని ఏర్పాటు చేశారు. అమార్గాలలో నిత్యం అనేక రకాలైన వాహనాలు ప్రయాణాలు సాగిస్తున్నాయి. కానీ కేవలం ఆర్టీసీ సేవలు మాత్రమే గడచిన రెండు నెలల నుండి పూర్తిగా ప్రయాణ సౌకర్యాలకు రద్దు చేసి గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందనీ విద్యార్థులు ప్రయాణికులు ప్రజలు.. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు ఉదయం సాయంకాలం పుస్తకాల సంచి వీపున మోసుకుంటూ 5 నుంచి 6 కిలో మీటర్లు రోడ్ వెంబడి కాలి నడక సాగిస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారు.. ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు సంబంధించిన బస్సులు మాత్రం చాలా సునాయసంగా రవాణ సాగిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ మాత్రం వింత పోకడలకు పోతూ ప్రభుత్వ పేద ప్రజల ప్రయాణ సంకల్పానికి విఘాతం కల్పిస్తూ. ప్రజల దైనందిన జీవన ప్రమాణ రవాణా సౌకర్యాలకు తీవ్ర. విఘాతం కల్పిస్తుందని ప్రజా ఇబ్బందులను దూరం చేసేలా సంబంధిత ప్రజా ప్రతి నిధులు అధికారుకు వెంటనే స్పందించి రేగడి చిల్కమర్రి బస్సు సేవలను పునరుద్ధరించాలని షాద్ నగర్ డిపో మేనేజర్ ను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు..

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా బ్రాంచ్ పాలకవర్గ సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదల...

ముఖ్య ప్రణాళికా అధికారి / ఎన్నికల అధికారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీనివాస్

**ఖమ్మం, సెప్టెంబర్ - 19: లోకల్ గైడ్: :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా బ్రాంచ్ యొక్క పాలకవర్గ సభ్యుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటీసు, షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఏ. శ్రీనివాస్ శనివారం విడుదల చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 15 జిల్లా కార్యవర్గ సభ్యుల స్థానాలకు గాను ఈ ఎన్నికలు జరగనున్నాయని, నామినేషన్ రుసుము రూ.10,000/- (తిరిగి చెల్లించబడదు) గా నిర్ణయించామన్నారు. ఎన్నికల నామినేషన్ల దాఖలు ఈ నెల 24 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఐడిఓసి, కలెక్టరేట్, ఖమ్మం నందు స్వీకరిస్తారని తెలిపారు. నామినేషన్ల పరిశీలన ఈ నెల 25 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 26 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని, అర్హమైన నామినేషన్ల తుది జాబితాను ఈ నెల 26 న మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత ప్రకటిస్తామన్నారు. ఏకగ్రీవ అభ్యర్థుల ప్రకటన (పోటీ లేని పక్షంలో) ఈ నెల 26న సాయంత్రం 5:00 గంటల తర్వాత చేయనున్నట్లు ఎన్నికల అధికారి అన్నారు.పోలింగ్ ను అక్టోబర్ 4 న (ఆదివారం) ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు టీటీడీసీ భవనం, ఇల్లందు క్రాస్ రోడ్, రామాలయం దగ్గర, ఖమ్మం లో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఓట్ల లెక్కింపు, ఫలితాలు ఛ ఆఫీస్ బేరర్ల ఎంపిక అక్టోబర్ 4 న పోలింగ్ ముగిసిన తదుపరి చేపట్టనున్నట్లు అన్నారు.నామినేషన్ పత్రాలను ఐడిఓసి, కలెక్టరేట్ ఖమ్మంలోని రూమ్ నెం: ఫీ-27 ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం నందు పొందవచ్చని, పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ పత్రమును స్వయంగా మొదటి మరియు రెండవ ప్రపోజర్లతో కలిసి ఎన్నికల అధికారికి అందజేయాలని అన్నారు. ఒక వ్యక్తి ఒక్క అభ్యర్థికి మాత్రమే ప్రపోజర్‌గా (మొదటి లేదా రెండవ) ఉండాలని, నామినేషన్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను సమర్పించాలని అన్నారు. ఓటు వేయడానికి వచ్చే సభ్యులు తప్పనిసరిగా ఐఆర్సిఎస్ గుర్తింపు కార్డు / ఆధార్ కార్డు లేదా ఇతర ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తెచ్చుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు, ఓటర్ల జాబితా కొరకు ఎన్నికల అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఎన్నికల అధికారి/ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## ఎలికట్టలో ఘనంగా గణేష్ నిమర్జనం వేడుకలు

సంప్రదాయబద్ధంగా జరిగిన గణనాథుని నిమర్జనం వేడుకలు

కోలాటాలతో డప్పులతో అడుగుల భజనతో గణనాథుని సాగనంపిన ఎలికట్ట గ్రామ ప్రజలు




**( లోకల్ గైడ్ షాద్ నగర్ )** దేశ సేవ గ్లోబల్ ఫౌండేషన్ : ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనంలో మహిళలకు ఉచిత లక్కీ డ్రా రూపంలో కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేశసేవ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ శివ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సొంత కాళ్లపై నిలబడాలి ఒకరిపై ఆధారపడకుండా జీవించాలని గ్రామంలో ఉన్నటువంటి మహిళలందరినీ లక్కీ డ్రా రూపంలో ఒక దగ్గర చేర్చి అందులో ఐదుగురికి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది . దేశ సేవ గ్లోబల్ ఫౌండేషన్ ముందు ముందు ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఇది కేవలం ఆరంభం మాత్రమే అని దేశ సేవ ఫౌండేషన్ ఫౌండర్ శివ గౌడ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శ్రీకాంత్, దేశ సేవ ఫౌండేషన్ కోఫౌండర్ సాయి గౌడ్ ఎలికట్ట గ్రామ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రౌడీషీటర్లకు డీఎస్పీ వెంకన్నబాబు కౌన్సిలింగ్...

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: డీఎస్పీ వెంకన్నబాబు

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు




**ఇల్లందు లోకల్ గైడ్ తెలంగాణ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం నాడు ఇల్లందు పోలీస్ స్టేషన్లో సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ వెంకన్నబాబు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లు ఇకపై ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలు, ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా బెదిరింపులు, దాడులు, అక్రమ కార్యకలాపాలు లేదా ఇతర నేరాలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు తమ గత నేర చరిత్రను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవిస్తూ, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని డీఎస్పీ వెంకన్నబాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐలు సురేష్, సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, ఉమా, సారంగపాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో భక్తులను ఆకట్టుకున్న గణనాథుడు

కరెన్సీ గణనాథుడు...

రూ..9,99,999 కరెన్సీ తో అలంకరణ....




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్) :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో ఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి వారికి 9,99,999 రూపాయల కరెన్సీ మాలలతో అలంకరించారు, ఇందులో 20, 50, 100, 500 నోట్ల తో గణనాథుని అందంగా అలంకరించారు, భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని కరెన్సీ అలంకరణలో ఉన్న గణేష్ ని ఆసక్తిగా తిలకించారు.పూజా కార్యక్రమంలో చకిలం మారుతి లత, చిట్టి మల్ల వినయ్ వర్షిత దంపతుల చే అర్చకులు పారువెల్ల అభిషేక్ శర్మ పూజలు చేయించారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, సెక్రటరీ తోడుపునూరి రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బాదం వాణి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు కోస్గిలో టి ఆర్ ఎస్ పాంచ జన్య సంకల్ప సభ

కల్వకుంట్ల కవిత రాక

సభను విజయవంతం చేయండి

టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్




**నారాయణపేట సెప్టెంబర్ 19:** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వ ర్యంలో ఆదివారం నిర్వహించనున్న పాంచ జన్య సంకల్ప సభకు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొంటారని సభను విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్య క్షులు గవినొళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. మధ్యా హ్నం 2 గంటలకు కోస్గి జూనియర్ కళాశాల మైదా నంలో జరిగే ఈ భారీ బహి రంగ సభకు తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరై పాంచ జన్య సంకల్పం యొక్క లక్ష్యాలు, ఉద్దేశా లు, సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఉచిత విద్య -- ఉచిత వైద్యం -- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన -- రైతు సంక్షేమం -- సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై సభలో ప్రజలకు వివరించనున్నట్లు గవినొళ్ల శ్రీనివాస్ తెలిపారు.ప్రజల సంక్షేమం, రైతుల అభివృ ద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా-వైద్య రంగాల్లో మెరుగైన సౌక ర్యాల కల్పన వంటి అంశా లపై ప్రజల్లో చైతన్యం తీసు కురావడమే పాంచ జన్య సంకల్ప సభ ముఖ్య ఉద్దే శమని ఆయన పేర్కొన్నా రు.ఈ సభను విజయ వంతం చేసేందుకు నారా యణపేట జిల్లా, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కోస్గి పట్టణానికి తరలివచ్చి సభలో పాల్గొనాలని కోరారు.మన హక్కుల కోసం -- మన భవిష్యత్తు కోసం -- పాంచ జన్య సంకల్ప సభకు భారీగా తరలిరండి" అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఫోటో రైట్ అప్:1.కల్వకుంట్ల కవిత,2.గవినోల్ల శ్రీనివాస్

## రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**నారాయణపేట సెప్టెంబర్ 19 :** నారాయణపేట రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారి ప్రసాదరావు శనివారం విడుదల చేశారు.ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి1గంటల వరకు నామినేషన్ల స్వీకరణ 25న నామినేషన్ల పరిశీలన ఉంటుందని తెలిపారు.26న ఉదయం 10 నుంచి 1గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు.3 గంటల తర్వాత అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు.అభ్యర్థుల మధ్య పోటీ లేకుంటే అభ్యర్థుల సంఖ్య 15 మంది లోపు ఉంటే ఏకగ్రీవంగా ఫలితాలను ప్రకటిస్తామన్నారు.15 కు మించి అభ్యర్థులు పోటీలో ఉంటే అక్టోబర్4 న ఉదయం 8 నుంచి 3 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు.ఆ వెంటనే ఓట్ల లెక్కింపు జరుగుతుందనీ ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ సహకారం తో గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు బ్యాగ్స్ నోట్ బుక్స్ పలకలు పంపిణీ..




**వాజేడు, లోకల్ గైడ్ :- ములుగు జిల్లా వాజేడు :** మండల పరిధిలోని ఎడీజేర్లపల్లి, కొత్తూరు ముత్తారం , పూసూరు, జగన్నాధపురం, మోట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారుగా 350 మంది విద్యార్థి విద్యార్థులకు బ్యాగ్స్ నోట్ బుక్స్ పలకలను జగన్నాధపురం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పేద విద్యార్థుల పట్ల ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్ ను ప్రత్యేకంగా వారు నడిపిస్తున్న స్వచ్ఛంద సంస్థ ను వారిని అభినందించారు.పేద పిల్లలపట్ల ఇంత మక్కువ చూపి వారికీ విద్యకు సంబందించిన వస్తువులను అందిచడం గొప్పవిషయమని కొనియాడారు.అలాగే విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ప్రతి పిల్లవాడు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణ రెడ్డి కాళ ప్రసాద్, ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య ,లక్ష్మణరావు, అదిశివ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల

## మధిర లో "ఏక్ పెడ్ మా కే నామ్ ప్రోగ్రాం



**మధిర, సెప్టెంబర్ ,19: లోకల్ గైడ్: :** మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ .శంకర్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సామినేని సుజాత హాజరై, కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని, తమ తల్లిదండ్రుల పేరుతో మొక్కలు నాటి వాటిని, తమ తల్లిదండ్రులు గా భావించి సంరక్షించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం లో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ ఖమ్మం గారి ఆదేశాల మేర మేరకు "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణంపై బాధ్యతాయుతమైన ఆలోచన పెంపొందుతుందని తెలిపారు. కళాశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ బితౌరియాలి అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## సివిల్ సర్వీసెస్-2027 ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం...

**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి**

**ఖమ్మం, సెప్టెంబర్ - 19: లోకల్ గైడ్:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ)-2027 పరీక్షల కోసం ఎస్.టి, ఎస్.సి, బి.సి. అభ్యర్థులకు రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ శ్రీరామ్స్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ భాగస్వామ్యంతో రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్ వద్ద గల ఎస్టీ స్టడీ సర్కిల్‌లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 100 మందిని (ఎస్టీ-75, ఎస్సీ-15, బీసీ-10) ఎంపిక చేస్తారని, గత ఐదేళ్లలో ప్రిలిమ్స్ అర్హత సాధించిన ఎస్టీ అభ్యర్థులను మరో 20 మందిని కలిపి మొత్తం 120 మందిని ఈ శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని ఉప సంచాలకులు అన్నారు. డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 21 నుండి 32 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, వికలాంగ అభ్యర్థులకు 35 సంవత్సరాల వరకు మినహాయింపు ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షలలోపు ఉండాలని అన్నారు.ఎంపికైన అభ్యర్థులకు 8 నెలల పాటు ఉచిత వసతి, భోజనంతో పాటు స్టడీ మెటీరియల్ అందిస్తారని ఉప సంచాలకులు అన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి ఈ నెల 23వ తేదీ వరకు గడువు ఉందని, ప్రవేశ పరీక్ష నెల 27వ తేదీన నిర్వహించబడుతుందని, సర్టిఫికేట్ల పరిశీలన ఒ ఇంటర్వ్యూలు అక్టోబరు 1వ తేదీన చేపట్టి, ఎంపిక జాబితా ప్రకటన అక్టోబరు 2 న చేయనున్నట్లు తెలిపారు. తరగతులు అక్టోబరు 5వ తేదీ నుండి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు, ఇతర వివరాల కోసం ష్ట్రజూం://షవశ్రీటుతీవ.ంతీఅతీఎంఋం.షిఎ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భక్తితో పాటు సామాజిక చైతన్యం..

## కేసముద్రంలో డ్రగ్స్ వ్యతిరేక లోగో ఆవిష్కరించిన సీఐ, ఎస్సై



**(లోకల్ గైడ్ మహబూబాబాద్) :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మండల కేంద్రంలో గల ఉప్పరపల్లి రోడ్డు 11వ వార్డులో శ్రీ సాక్షి గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు రూపొందించిన నూతన లోగోను ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ల చేతుల మీదుగా వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ యూత్ అసోసియేషన్ సభ్యులు "ప్రాణం పోతే ప్రాణం తిరిగి రాదు - ప్రాణం మీదే, రక్షణ మీదే... సే నో టూ డ్రగ్స్" అనే అత్యంత విలువైన, సామాజిక అవగాహన కలిగించే అంశంతో లోగోను విడుదల చేయడం అభినందనీయమన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని కమిటీ సభ్యులు గత ఐదు రోజులుగా రోజుకో రకమైన సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉత్సవాల్లో ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఈ క్రమంలో చిన్నపిల్లలతో నిర్వహించిన 'ఉట్ల కొట్టే' (ఉట్ల సంబరం) పోటీలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.భక్తిభావంతో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ సాక్షి గణపతి యూత్ అసోసియేషన్ సభ్యులను, గ్రామ ప్రజలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ , యూత్ అసోసియేషన్ సభ్యులు, స్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఐటీడీఏ కోసం గిరిజన గర్జన

**గిరిజన సమస్యలపై భూక్యా వీరభద్రం డిమాండ్..**

**రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ఖమ్మం కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ఐటీడీఏ ఏర్పాటు అత్యవసరమని అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని భాగం రామ నరసయ్య భవన్‌లో శనివారం తెలంగాణ గిరిజన సంఘం మండల కమిటీ విస్తృత సమావేశం మండల అధ్యక్షులు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అభివృద్ధి సంస్థ అవసరమని పేర్కొన్నారు. మండల పరిధిలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు సంఘం ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించి తండా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1న మండల మహాసభ నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్ సంతోష్‌నగర్‌లో నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని గిరిజనులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను కారేపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేసి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, మాలోతు బాలు నాయక్, బానోతు శ్రీనివాస్ నాయక్, భూక్యా రాంబాబు నాయక్, భూక్యా రమేష్, అజ్మీరా శ్రీను, బానోతు కిషన్ నాయక్, ధర్మశోత్ సూర్య నాయక్, భూక్యా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలో రత్నదీప్‌లో కలకలం

**-- పురుగులు పట్టిన జ్యూసులు.. కుళ్లిన ఐస్‌క్రీములు?**

**-- కాలం చెల్లిన ఉత్పత్తుల విక్రయంపై వినియోగదారుల ఆందోళన**

**-- ఫుడ్ సేఫ్టీ అధికారులపై అసంతృప్తి**



**లోకల్ గైడ్ సైబరాబాద్ :** గంగారంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో నాసిరకం, కాలం చెల్లిన ఆహార ఉత్పత్తుల విక్రయంపై కలకలం రేగింది. పురుగులు పట్టినట్లు కనిపించిన జ్యూస్ బాటిళ్లు, దుర్వాసన వస్తున్న ఐస్‌క్రీములను విక్రయిస్తున్నారంటూ వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో సూపర్ మార్కెట్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ సిబ్బందిని నిలదీశారు. స్థానికుల వివరాల ప్రకారం.. సూపర్ మార్కెట్‌లో కొనుగోలు చేసిన కొన్ని జ్యూస్ బాటిళ్లలో పురుగులు కనిపించడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. అదేవిధంగా కొన్ని ఐస్‌క్రీములు దుర్వాసన వస్తూ, నాణ్యత కోల్పోయిన స్థితిలో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఆహార పదార్థాల నిల్వ, విక్రయాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. కొన్ని ఉత్పత్తులపై కాలం చెల్లిన తేదీలను మార్చి విక్రయిస్తున్నారనే అనుమానాలను కూడా వినియోగదారులు వ్యక్తం చేశారు. వినియోగదారులు సూపర్ మార్కెట్ సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. చిన్నారులు, కుటుంబాలతో వచ్చే ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే జ్యూసులు, ఐస్‌క్రీముల విషయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫోన్ చేసినా..**

సమాచారం తెలుసుకున్న వినియోగదారులు సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదని ఆరోపించారు. దీంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఆహార పదార్థాల విక్రయాలపై ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను పరిశీలించాలని కోరుతున్నారు.

**తనిఖీలు చేపట్టాలని డిమాండ్..**

కాలం చెల్లిన లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు వినియోగించే ఉత్పత్తుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో సంబంధిత అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి, అనుమానిత ఉత్పత్తుల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి.**

**- కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్.**



**నారాయణపేట సెప్టెంబర్ 19 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జ నం సందర్భంగా చేపట్టా ల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గణేష్ నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, విగ్రహాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకుతావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు.కొండారెడ్డిపల్లి చెరువులో ప్రస్తుతం నీటి మట్టం తక్కువగా ఉన్నం దున నిమజ్జనం సమ యంలో భక్తులు ప్రమాద వశాత్తు చెరువులోకి వెళ్ల కుండా చెరువు అంచు వరకు అవసరమైన బారికేడింగ్, రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు/పడ్లలు, ఇతర రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. చెరువులోకి ఎవరూ వెళ్ల కుండా పోలీసు సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ చేప ట్టాలని, ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా నిమజ్జ నం జరిగే అవకాశం ఉన్నం దున చెరువు పరిసరాల్లో తగినంత విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిమజ్జనానికి వచ్చే వాహనాలు, భక్తుల రద్దీతో ట్రాఫిక్‌కు అంతరా యం కలగకుండా ముంద స్తుగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను క్రమబద్ధీకరించి, అత్యవసర పరిస్థితుల్లోఅంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవల వాహనాలు సులభంగా చేరుకునేలా మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొండారెడ్డిపల్లి చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందున 15 అడుగులకు పైగా ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయ కుండా కృష్ణా నది లేదా అధికారులు గుర్తించిన ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. అలాంటి విగ్రహాలను తరలించే సమయంలో నిర్వాహకు లకు ఇబ్బందులు కలగ కుండా రూట్, ట్రాఫిక్, పోలీ సు బందోబస్తు, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయా లని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో భక్తులకు తాగునీరు, పారి శుద్ధ్య, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పని చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.గణేష్ నిమ జ్జనం ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమా పక, నీటిపారుదల తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో పనిచేసి నిమ జ్జన కార్యక్రమాన్ని ప్రశాం తంగా, సురక్షితంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా నిమజ్జనంపై శాఖల అధికారులు నిమజ్జ న ఏర్పాట్లకు సంబంధిం చిన వివరాలను కలెక్టర్, ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేశ్, డీఎస్పీలు మహేష్, నల్లు లింగయ్య, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ,ఎస్పీ

## రోగుల భద్రత--నాణ్యమైన వైద్య సేవలే ధ్యేయం:

## డా. డి. రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య ఆరోగ్యశాఖ అధికారి





**ఖమ్మం, సెప్టెంబర్ 19: లోకల్ గైడ్ :** పాలేరు నర్సింగ్ ఒ మెడికల్ కాలేజీలో 'పేషంట్ సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా, ఈరోజు వరల్డ్ స్నేక్ బైట్ అవేర్‌నెస్ డే 19-09-26 పురస్కరించుకొని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు మాట్లాడుతూ, వైద్య చికిత్సల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, రోగుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం,ప్రతి వైద్యుడి, ఆరోగ్య కార్యకర్త ప్రాథమిక బాధ్యత అని, శనివారం,ఖమ్మం రూరల్ / ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పాలేరు నర్సింగ్ ఒ మెడికల్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'పేషెంట్ సేఫ్టీ వీక్' (సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు), అలాగే 'వరల్డ్ స్నేక్ బైట్ అవేర్‌నెస్ డే' అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రామారావు మాట్లాడుతూ,రోగుల భద్రత -- నిరంతర పర్యవేక్షణ ఆసుపత్రుల్లో సరైన రోగ నిర్ధారణ , సురక్షితమైన మందుల పంపిణీ, ఇన్ఫెక్షన్ల నియంత్రణ వంటి అంశాల్లో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని,రోగులు, వారి బంధువులు కూడా తమకు అందుతున్న వైద్య చికిత్స, మందుల వివరాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పాముకాటు -- అపోహలు వీడాలి, ప్రాణాలు కాపాడాలి గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజల్లో పాముకాటు పట్ల మూఢనమ్మకాలు, అపోహలను వీడాలని డి ఎం హెచ్ఓ హెచ్చరించారు.తక్షణమే ప్రథమ చికిత్స (బీఎల్టీర్ గాజు) శ్రీఘ్ర బాధితుడిని కంగారు పడకుండా ప్రశాంతంగా ఉంచాలి,కాటు వేసిన శరీర భాగాన్ని వీలైనంత కదలకుండా స్థిరంగా ఉంచాలి,శరీరానికి ఉన్న గాజులు, ఉంగరాలు, బిగుతైన బట్టలను వెంటనే తొలగించాలి అని,ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 లేదా ఇతర వాహనాల ద్వారా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి ని, గాయం వద్ద బ్లేడుతో కోయడం, విషాన్ని నోటితో పీల్చడం చేయకూడదు అని,రక్త ప్రసరణ ఆగిపోయేలా గట్టిగా తాడు లేదా వస్త్రంతో కట్టు (టోర్నికెట్) కట్టరాదు అని,మంత్రాలు, తాయెత్తులు, నాటు వైద్యం పేరుతో విలువైన కాలాన్ని వృథా చేయకూడదు అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా 'యాంటీ-స్నేక్ వెనమ్' జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రితో పాటు ఖమ్మం జిల్లాలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాముకాటు విరుగుడు ఇంజెక్షన్లు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో పొలాల్లో పనులకు వెళ్లే రైతులు, కూలీలు గమ్ బూట్లు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నర్సింగ్ ఒ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, వైద్య అధ్యాపకులు, వైద్యులు, "రామెడికల్ సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డా. డి. రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ,ఖమ్మం జిల్లా.

## రూ.900 కోట్ల అవినీతి, మార్కెట్లో ఉన్న ధర కంటే ఎక్కువగా వేసి

**సంబంధిత శాఖ మంత్రులకు తెలవకుండా ముఖ్యమంత్రి మోసం**

**ఎస్సీ,ఎస్టీ కాంట్రాక్టర్స్ జేఏసీ కన్వీనర్ మంద శ్యామ్....వెల్లడి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్19(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, గురుకులాలలో చదువుకుంటున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల పొట్ట కొట్టి తొమ్మిది వందల కోట్ల రూపాయల భారీ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెర లేపారని ఎస్సీ,ఎస్టీ కాంట్రాక్టర్స్ జేఏసీ కన్వీనర్ మంద శ్యామ్ ఆరోపించారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద శ్యామ్ మాట్లాడుతూ విద్యాశాఖలో దోపిడీ చేయాలనే ఉద్దేశంతో విద్యాశాఖను తన ఆధీనంలోనే పెట్టుకొని ఇప్పటికే జార్ఖండ్, ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాలతో పాటు తెలంగాణలో సైతం సివిల్ సప్లై శాఖకు చెందిన కాంట్రాక్టు సరిగా చేయకపోవడం వల్ల కాంట్రాక్టు రద్దు చేసి డిబార్ చేసిన కోట్ల సౌమ్యం జిత్తు చేసిన నేరంలో ఇంకా సెంట్రలైజ్ పద్ధతిలో కాంట్రాక్టు ఇచ్చి పేద విద్యార్థులకు నాణ్యతలేని వంట సరుకులతో ఆహారం తయారుచేసి వారి ఎదుగుదలకు తీవ్ర ఆటంకం కలిగించే విధంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు లభించే వస్తువులనే ఎక్కువ ధరలు చూపించి కోట్లాది రూపాయల కుంభకోణానికి తెర లేపారని అన్నారు. ఇప్పటికైనా పాత పద్ధతిని పునర్ధరించి నూతన పద్ధతికి స్వస్తి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోహనుమకొండ జిల్లా కన్వీనర్ బొల్లె మధుకర్, తెలంగాణ లీగల్ అడ్వైజర్ మారపల్లి మనోజ్, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చందు గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పుష్పలతయ్య, కంటెస్టెడ్ కౌన్సిలర్ ఒంటేరు చక్రి, గోవిందరాజు, మందసత్యం, స్టాలిన్ మహిపాల్, శ్రీ హర్ష రోహిత్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో దోపిడీని బయటపెడతా...

**కేసీఆర్ భూకబ్జాల లెక్కల్లాగే ఇబ్రహీంపట్నంలో దోపిడీ బయటపెడతాం....**

**బీఆర్ఎస్ వారు కబ్జా చేసిన ప్రతీ గుంటనూ పేదలకు పంచుతాం...**

**అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక బట్టకాల్చి మీదేసేలా కొందరు తీరు...**

**తెచ్చిన నిధులపై అంబేద్కర్ చౌరస్తాలో మా నాయకులతో చర్చకు రండి..**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ...**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 ( లోకల్ గైడ్ ) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ విధంగా కేసీఆర్ కుటుంబం చేసిన భూకబ్జా లెక్కలు బయటపెట్టారో... అదేవిధంగా ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ నేతలు చేసిన భూదోపిడీని బయటికి తీస్తామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నంలో భూకబ్జాల విషయంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన ఎమ్మెల్యే... ఇప్పటికే చాలా చోట్ల కబ్జాకు గురైన భూములను గుర్తించినట్లు చెప్పారు. అసైన్డ్ వారు, వారి అనుచరులు ఆక్రమించిన మిగతా భూముల వివరాలు బయటపెడతామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు పదేళ్లలో ఆక్రమించిన ప్రతీ గుంటనూ పేద ప్రజలకు పంచనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. నియోజకవర్గానికి వస్తున్న నిధులు, జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని మల్‌రెడ్డి మండిపడ్డారు. బట్టకాల్చి మీదేసే తీరుగా ప్రవర్తిస్తున్నా... ప్రజల కోసం ఓపికతో ఉంటున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లలో తమ అభివృద్ధి, పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అభివృద్ధిపై అంబేద్కర్ చౌరస్తాలో తమ పార్టీ నేతలతో చర్చకు రావాలని సూచించారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవటమే అంతిమ లక్ష్యంగా ఆయన చెప్పారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# టీఆర్పీ జనచైతన్య మహా పాదయాత్ర కు విశేష స్పందన

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో జోరుగా సాగుతున్న మహా పాదయాత్ర

సకల జనుల సంక్షేమమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రథమ కర్తవ్యం..



**లోకల్ గైడ్ న్యూస్ 19 కొందుర్గ్:** టీఆర్పీ అధినేత తీన్మార్ మల్లన్న జనచైతన్య.మహా పాదయాత్ర 3 వ రోజు రంగారెడ్డి శంషాబాద్ మున్సిపాలిటీ సమీప గ్రామమైన తొండ్డుపల్లిలో ఉదయం 9 గంటలకుప్రారంభమైంది.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లనతో షాద్ నగర్ నియోజక వర్గం నేతలు ఆయన వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా టీఆర్పీ వ్యవస్థాపకుకు మల్లన్న మాట్లాడుతూ సామాజ్యశీలో అట్టడుగు వర్గాలకు రాజకీయ చైతన్యం ద్వారా వారికి సమాన అవకాశాలు లబిస్తాయని స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు కొన్ని వర్గాలు మాత్రమే అన్ని అవకాశాలపొందుతున్నాయి సమాజ్యంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కేవలం టిఆర్పి తోనే సాధ్యం అందుకు ప్రజలందరూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నీ అనుసరించి ఆదరించాలని ఆయన పాదయాత్రలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు..ఈకార్యక్రమంలో షాదానగేర్ నియోజక వర్గం నేతలు ఎమ్మె సంతోష్, రాధాకృష్ణ ,దర్గా వెంకటేష్ ,ఎలందర్ యాదగిరి..పాల్గొన్నారు..

# జూరాల సాగునీటి విడుదల చేయాలి

ప్రాజెక్టుపై బిజెపి ధర్నా



**నారాయణపేట సెప్టెంబర్ 19 :** జూరాల ఎడమ కాల్వ నుంచి నీటి నీ విడుదల చేయాలని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుపై శనివా రం ఉదయం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడడంలో రాష్ట్ర ప్రభు త్వం నీటిపారుదల శాఖ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు నిల్వ ఉన్న ప్రస్తుత ఖరీఫ్లో కనీసం వార బంది పై సైతం ఆయకట్టు కింద పంటలను పంటలకు నీటిని విడుదల చేయక పోవడం విడ్డూరమన్నారు. ఆత్మకూరు మండలం పరి ధిలో జూరాల ప్రాజెక్టు ప్రధా న ఎడమకాల కింద మొద టి ఆయకట్టుకు సాగునీరు సమక సమకూర్చకపోవడం జూరాల ప్రాజెక్టు చరిత్రలోనే మొదటిసారి అని పేర్కొన్నా రు. ప్రస్తుత ఖరీఫ్లో పంటల ను కాపాడే బాధ్యత పూర్తి గా ప్రభుత్వానిదే నన్నారు. ఇప్పటికే సాగునీరు లేక సాగు చేసిన వరి పంట ఎండుతోందని అన్నారు. మూడు గంటలకు పైగా కొనసాగిన రాస్తారోలు కోలో ఆత్మకూరు మండలం పరిధి లోని అన్ని గ్రామాల చెందిన రైతులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రాజెక్టుపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి ప్రయా ణికులు అవస్థలు పడ్డారు. వెంటనే సమస్యను ఉన్న తాధికారులకు వివరించి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని సంబంధి త ఏఈ వంశీకృష్ణ హామీ ఇవ్వడంతో రాస్తారోకో విర మించారు. ఈ కార్య క్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అయ్య గారి ప్రభాకర్ రెడ్డి కొండ య్య అశ్విన్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి ,మెర్వ రాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు

# విద్యాభివృద్ధిలో తల్లి దండ్రుల భాగస్వామ్యం కీలకం

ఎచ్ ఎం దండు శేఖర్



**నారాయణపేట సెప్టెంబర్ 19:** విద్యాభువృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యు లు కావడం కీలకమని ఎచ్ ఎం. దండు శేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు శనివారం కృష్ణ మండల ప్ర ముదుమాల పాఠశాలలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్,విద్యార్థుల తల్లిదం డ్రులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిపై తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించారు. యూకేజీ, 1వ తరగతి, 2వ తరగతి, 3వ తరగతి, 4వ తరగతి, 5వ తరగతి విద్యార్థుల ప్రగతి, అభ్యసనస్థాయిని తల్లిదం డ్రుల ముందుంచి వివరిం చారు.తల్లిదండ్రులు విద్యా ర్థుల అభ్యసన స్థాయిపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, కొంతమంది విద్యార్థులు రాతపనిపై ఎక్కువగా దృష్టి సారిస్తున్న ప్పటికీ, చదవడంపై మరింత శ్రద్ధ అవసరమని సూచించారు.విద్యార్థుల చదువు, పఠన సామర్థ్యం, అభ్యసన ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను పూర్తి చేయడం,కూలే ప్రమాదం లో ఉన్న పాత పైకప్పును తొలగించడం వంటి అంశా లపై సమావేశంలో చర్చిం చి, అందరి సమ్మతితో తీర్మానం చేశారు. పాఠశాల లో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి,విద్యార్థుల అభివృద్ధికి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి తాము అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడా నికి సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులు, యువకులు తెలిపారు.విద్యార్థుల భవి ష్యత్తు కోసం పాఠశాల--ఉపాధ్యాయులు--తల్లిదండ్రులు--సమాజంలి సమన్వయంతో ముందుకు సాగితే మరింత మెరుగైన విద్యా ఫలితాలు సాధించ వచ్చనీ అన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యా యులుభారతి,రవికుమార్,పద్మావమ్మ,కలిమొద్దీన్,రేణుక,మహిత,సోఫి,విద్యార్థుల తల్లిదండ్రులు హన్మన్న,అంజప్ప,వెంకటేష్,తిమ్మన్న,మహాదేవి,నర్సప్ప,అశోక్,పార్వతమ్మ,రఫీ,రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:5.సమావేశంలో మాట్లాడుతున్న ఎచ్ ఎం.శేఖర్

# యువతకు సాంకేతిక నైపుణ్యాలే లక్ష్యం

**'యుడాన్'తో 5,500 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ**

**సాంకేతిక నైపుణ్యాలను ఉపాధితో అనుసంధానించాలి: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**లోకల్ గైడ్ అమనగల్లు, సెప్టెంబర్ 19 :** తెలంగాణ యువతను భవిష్యత్ సాంకేతిక రంగానికి సిద్ధం చేయడంతో పాటు, నైపుణ్యాల ఆధారంగా ఉపాధి అవకా శాలకు అనుసంధానం చేయడమే లక్ష్యంగా టాస్క్--డెల్ టెక్నాలజీస్ భాగస్వామ్యంతో చేపట్టనున్న 'యుడాన్' కార్యక్రమంపై హైదరాబాద్లో సమావేశం నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టాస్క్ ముఖ్య నిర్వహణాధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక రంగానికి అనుగుణంగా యువతకు కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, డిజిటల్ నైపుణ్యాలు వంటి అంశాల్లో శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఆధునిక సాంకేతిక శిక్షణ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు.యుడాన్ కార్యక్రమం ద్వారా తెలంగాణలో 5,500 మంది విద్యార్థులకు 25 కేంద్రాల్లో మూడు నెలలపాటు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు పరిశ్రమల పరిచయం, ఉద్యోగానికి అవసరమైన సామర్థ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. విద్య పూర్తయ్యే వరకు వేచి ఉండకుండా, విద్యార్థులు చదువుకునే సమయంలోనే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పొందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. టాస్క్--డెల్ టెక్నాలజీస్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా యువతకు శిక్షణతో పాటు ఉపాధి, శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి దిశగా అవకాశాలను అనుసంధానం చేయడంపై దృష్టి సారించనున్నారు. సమావేశంలో ఐటీ అండ్ సీ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నితిన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మండలి కార్యదర్శి రామ్, డెల్ టెక్నాలజీస్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**భద్రాచలం , లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచలం పట్టణంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీరంలోని నిమజ్జన ఘాట్ల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. నిమజ్జన ఘాట్ల వద్ద లాంచీలు, బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీటి సౌకర్యం, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. నదీ తీర ప్రాంతంలో ఎలాంటి అపశృతి చోటుచేసుకోకుండా విస్తృత రక్షణ చర్యలు చేపట్టాలని సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్, డీఎస్పీ అరుణ్ కుమార్‌ను ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భద్రాచలానికి వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, రవాణా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, అటవీ, నీటిపారుదల, దేవాదాయ, పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిమజ్జనాలను నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిర్వహించాలని, వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రావద్దని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, భక్తులు ఊరేగింపుల సమయంలో క్రమశిక్షణ పాటించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడకుండా శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డీజేలు, అధిక శబ్దంతో కూడిన సంగీతాన్ని వినియోగించరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు ఊరేగింపులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్తర ద్వార దర్శనం, చిత్రకూట మండపం పరిసరాలు, గోశాల ప్రాంతం, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, రామాలయం, మాడవీధులు, పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు ఎలాంటి నాణ్యతా లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్మాణాలు దశాబ్దాల పాటు పటిష్టంగా ఉండేలా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందే గోదావరి పరివాహక ప్రాంతంలోని ఘాట్ల నిర్మాణాలు, అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, డీఎస్పీ అరుణ్ కుమార్, పంచాయతీ ఈఓ శ్రీనివాస్ రావు, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, ఎంపీఐ వెంకట పుల్లయ్య, నీటిపారుదల శాఖ ఏఈఈలు రవితేజ, గణేష్, ఐటీసీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

**విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేది గురువులే:**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలి:**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఐడీఓసీలో ఘనంగా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం**



**భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి) :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. గురువుల మార్గనిర్దేశంతోనే నేడు ఎంతోమంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లు, వైద్యులు, ఇంజినీర్లుగా ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని తెలిపారు. తన చిన్ననాటి విద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకుంటూ ఘన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన గురువు గోపాల్‌రావు ఉచితంగా ట్యూషన్ చెప్పి తన విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని చెప్పారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో చదివిన తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి తన ఉపాధ్యాయులు అందించిన విద్య, ప్రోత్సాహమే కారణమన్నారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన డీఎస్సీ నియామకాలను పునరుద్ధరించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు అల్పాహారం, ఉచిత మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నామని, ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... కుటుంబంలో తల్లిదండ్రుల తర్వాత పిల్లలు పాఠశాలలో ఉపాధ్యాయులనే ఆదర్శంగా భావిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంలో గురువులదే ముఖ్యపాత్ర అని అన్నారు. తాను కూడా ఉపాధ్యాయ కుటుంబం నుంచే వచ్చానని, తన తండ్రి రిటైర్డ్ ప్రిన్సిపల్‌గా, తల్లి రిటైర్డ్ లెక్చరర్‌గా సేవలందించారని గుర్తుచేసుకున్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులు సైతం బోధనా వృత్తిని ఎంతో గౌరవించారని, ఉపాధ్యాయులు అదే స్ఫూర్తితో యువతను సన్మార్గంలో నడిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణ సంకల్పంతో సర్కార్ దవాఖానా పనులు..

ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిని మోడల్‌గా తీర్చిదిద్దుతాం...

అందుకే ప్రతీదశ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నా...

పెద్దచెరువును టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతా...

నియోజకవర్గంలో ప్రతీరోడ్డు బాగుకోసం దృష్టి..

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...

ప్రభుత్వాస్పత్రి నిర్మాణ పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే...



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19( లోకల్ గైడ్ ) :** వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏ సంకల్పంతో నిర్మిస్తున్నానో... అదే సంకల్పంతో ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రి నిర్మాణం చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు.... శనివారం ఇబ్రహీంపట్నంలో పర్యటించిన ఆయన... ప్రభుత్వాస్పత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు చేసిన ఎమ్మెల్యే... వీలైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా దిశానిర్దేశం చేశారు. తాత్కాలిక ఆస్పత్రిలో సేవలు, మౌలికసదుపాయాలు, తదితర అంశాలపై వైద్యులతో చర్చించారు. పేదలకు పైసా ఖర్చులేకుండా కార్పొరేట్ ఆస్పత్రి తరహాలో వైద్యసేవలందించే దిశగా ఇబ్రహీంపట్నం సర్కార్ దవాఖాను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే పనుల పురోగతిని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేస్తామన్న మల్‌రెడ్డి... ఆస్పత్రికి కావాల్సిన సౌకర్యాలను, వైద్యులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇబ్రహీంపట్నం పెద్దచెరువు పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దటంపై దృష్టిసారించినట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి చెప్పారు. బోటింగ్, రెస్టారెంట్‌లాంటి వాటి ఏర్పాటుతో టూరిజం స్పాట్‌గా మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ప్రతీ గల్లీతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రోడ్ల బాగుకు దృష్టి సారించినట్లు మల్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని... నిర్మాణంలో ఉన్న రోడ్లన్నీ త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,.కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్. రాచర్ల వెంకటేశ్వర్లు... కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా.సింగల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కురుమ మంగమ్మ.కౌన్సిలర్స్ నీలం భాను బాబు.దారు రాఘవేందర్...దొంతరమోని భార్గవి రాజు.రామదాస్ నాయక్.మార్కెట్ డైరక్టర్ మహేష్ గౌడ్ , బుగ్గ రాములు .కోడూరు రమేష్..జ చిన్నమోని రమేష్ ,సతీష్,సత్య వాణి.ప్రేమ్...రమాకాంత్ రెడ్డి...రామకృష్ణ,యాదవ్. భానుసుమన్.. అయాన్.ఇమ్రాన్.తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణే మన బాధ్యత : సర్పంచ్ దండు ప్రవీణ్

**అప్పాయిగూడెం పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్ ..**

**విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన**




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** పచ్చని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అప్పాయిగూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ పిలుపునిచ్చారు. అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ అప్పాయిగూడెం పాఠశాలలో శుక్రవారం "ఏక్ పేడ్ మా కె నామ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ, నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా పెంచాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, నేడు నాటిన మొక్కలే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చదనాన్ని అందిస్తాయని కార్యక్రమంలో పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించి వృక్షాలుగా ఎదిగేలా చూస్తామని సిబ్బంది, తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు సత్యవతి, కార్యదర్శి కృష్ణవేణి, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, ఉపాధ్యాయులు జి. సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడే.. నాణ్యమైన విద్యకు బాట!

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

ఎంపీపీఎస్ వాగొడ్డు తండ ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న





**టేకులపల్లి, సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అనేక ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ఎంపీపీఎస్ వాగొడ్డు తండ ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి అందుతున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రీ-ప్రైమరీ విద్య అందుబాటులోకి రావడంతో చిన్నారులకు చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తి, అభ్యాస సామర్థ్యాలను పెంపొందించే అవకాశం ఏర్పడిందన్నారు. విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే విద్యాబోధన అందించడం అభినందనీయమని, తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లోని ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. "ప్రైవేట్ విద్య వద్దు.. ప్రభుత్వ విద్య ముద్దు" అనే భావనతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ టీచర్ మాలోత్ రాణి, ఉపాధ్యాయులు భానుప్రియ, మాలోత్ చైతన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## 80 రోజులుగా కొనసాసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 19:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేన్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం 80వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగుతున్నది. బిజెపి మాజీ కౌన్సిలర్ గోవింద్ పసారి వారి తండ్రి జ్ఞాపకా ర్థం స్పాన్సర్ చేశారు. అన్న దాన కార్యక్రమం స్థానిక సత్యనారాయణ స్వామి చౌరస్తా, సెంటర్ చౌక్ లో రెండు చోట్ల నిర్వహించా రు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమా ర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ, లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్: 6. అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## వినాయక మండపాలను సందర్శించిన జలిగాం రాకేష్

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 131వ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు జలిగాం రాకేష్ సందర్శించారు. ఆయా ప్రాంతాల నిర్వాహకులు, భక్తుల ఆహ్వానం మేరకు మండపాలకు చేరుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాదకార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయకుని ఆశీస్సులతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జలిగాం రాకేష్ ఆకాంక్షించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను ఈ సందర్భంగా జలిగాం రాకేష్ అభినందించారు. ఉత్సవాల్లో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక అధ్యక్షులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీలను అరికట్టాలి

జడ్జి దుర్గం గణేశ్




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్) :** మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీలను అరికట్టాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ" అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ బలవంతంగా భయపెట్టి మోసంతో మనుషులను రవాణా చేయడం, మహిళలు , బాలికలపై లైంగిక దాడులు చేయడం చట్టరీత్యా పెద్ద నేరమని, విద్యార్థులు ఇలాంటి సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధిపేరుతో మహిళలను అక్రమంగా రవాణా చేసి లైంగిక దోపిడీలకు పాల్పడే ముఠాల పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటటున్నారని, ఇలాంటి కేసులకు సంబంధించి నేరస్థులకు ప్రత్యేక కోర్టుల ద్వారా జీవిత ఖైదు విధించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించాలని సూచించారు, మాదక ద్రవ్యాల, గంజాయి సేవించడం, వాటిని సరఫరా చేయడం నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, బాలికల పట్ల లైంగిక దోపిడీ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి గణేష్ మాదక ద్రవ్యాలను అరికడతామని విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య,, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్, న్యాయవాదులు బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, మాదూరి పృథ్వీ , ఆకారపు రామకృష్ణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత, ఎక్సైజ్ సిఐ రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని నిర్దేశించుకుని శ్రమిస్తే విజయం తథ్యం: కలెక్టర్ రాజర్షిషా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** నిశ్చత లక్ష్యంతో శ్రమిస్తే విజయం సాధించడం తథమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో 200 మంది అభ్యర్థులకు ఏర్పాటు చేసిన ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోచింగ్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి వెలిగించి, సరస్వతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన కానిస్టేబుల్ లను కలెక్టర్ సన్మానించి అభినందించారు. వారు ఈ సందర్భంగా వారి కొంచింగ్ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కేవలం 20 నుంచి 25 రోజుల్లోనే అధికారుల బృందం సమన్వయంతో మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ శిక్షణ కోసం మొత్తం 465 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రతిభ ఆధారంగా 200 మందిని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు మనసులోని భయాన్ని పూర్తిగా విడనాడి, లక్ష్య సాధనపైనే పూర్తిగా దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అర్హత, ప్రతిభ ఉన్నందుకే ఈ శిక్షణకు ఎంపికయ్యారని, స్టడీ సర్కిల్లో అవసరమైన డిజిటల్ బోర్డులు, నాణ్యమైన స్టడీ మెటీరియల్, అవసరమైన ఫర్నిచర్ వంటి అన్ని వసతులను ప్రభుత్వం సమకూరుస్తోందని తెలిపారు. రెండు నెలల పాటు (60 రోజులు) సాగే తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ నోట్స్ తయారు చేసుకోవాలని, సందేహాలు వస్తే సంకోచించకుండా ఫ్యాకల్టీని అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రోజూవారీ, వారంతపు, గ్రాండ్ టెస్టులను క్రమం తప్పకుండా రాస్తూ, మార్కులు తక్కువ వచ్చిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. తాను సైతం గతంలో ఐఐటీ కాన్పూర్లో చదువుకునే రోజుల్లో సీనియర్ అధికారుల మార్గదర్శనం తీసుకున్నట్లు కలెక్టర్ గుర్తుచేశారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు రేపు యూనిఫామ్ ధరించి విజేతలుగా నిలిచి, భావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత కుమారి, ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు రమేష్, ప్రవీణ్ కుమార్, ఫ్యాకల్టీ రమణ, మోటివేటర్ సల్ల విజయ బాబు, స్టడీ సర్కిల్ సిబ్బంది, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు బయ్యారం, మహబూబాబాద్‌లో రవాణా శాఖ అధికారుల అవగాహన




**లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 మహబూబాబాద్ :** .. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలి మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ జిల్లా అధికారి శంకర్ నాయక్ ఆదేశాల మేరకు బయ్యారం మండలంతో పాటు మహబూబాబాద్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్ల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రమాద హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ మార్కింగ్‌లు, రిఫ్లెక్టర్లు తదితరాలను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద తప్పనిసరిగా వాహనాన్ని నిలిపివేయాలని, గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పుడు మాత్రమే ముందుకు వెళ్లాలని, ఆరెంజ్ సిగ్నల్ వద్ద అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అలాగే రోడ్డు డిజైన్‌ను గమనిస్తూ ప్రమాదకరమైన మూల మలుపులు, కూడళ్లు, ఇరుకైన రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల సమీపంలో వేగాన్ని తగ్గించి అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడింగ్ చేయకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహనాన్ని నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని అధికారులు స్పష్టం చేశారు. అలాగే డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఆటోకు చెల్లుబాటు అయ్యే పర్మిట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని రోడ్డుపైకి తీసుకెళ్లే ముందు బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్, రిఫ్లెక్టర్లు తదితరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో వాహనం కనిపించేలా రిఫ్లెక్టర్లు, లైట్లు సక్రమంగా ఉండాలని, వాహనంలో సాంకేతిక లోపాలు ఉంటే వాటిని సరిచేసిన తర్వాతే రోడ్డుపై నడపాలని అధికారులు సూచించారు. ప్రయాణికులను ఎక్కించుకునే సమయంలో రోడ్డు మధ్యలో కాకుండా సురక్షితమైన ప్రదేశంలో వాహనాన్ని నిలిపి, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తమ భద్రతతో పాటు ప్రయాణికులు, పాదచారులు, ఇతర వాహనదారుల భద్రతను కూడా బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాసీం సాహెబ్, ూవీఎ×, వెంకట్ రెడ్డి, ూవీఎ× పాల్గొని ఆటో డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు. మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం.

## గణేశుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డులో పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ యువ నాయకులు, చొప్పరి అరుణ్ కుమార్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. గణేష్ ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అన్నదానం చేయడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని ఆయన అన్నారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. భక్తులు గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అందరూ సహకరించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానంఅనంతరం కార్యక్రమ నిర్వాహకులు చొప్పరి అరుణ్ కుమార్, అంజలి దంపతులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, అన్నదాన కార్యక్రమం గురించి నిర్వాహకులను మాజీ ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమ నిర్వాహకుడు చొప్పరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు, స్థానిక ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, మాజీ కౌన్సిలర్ పసేడ్ల మమత సంపత్, అనుమాల బాపూరావు, బిఆర్ఎస్ యువ నాయకులు పురం రమణ, చొప్పరి లక్ష్మరాజశీ, బొజ్జ శరత్ కుమార్, చొప్పరి అంజయ్య, వేయికండ్ల నరేందర్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, చొప్పరి సాయికుమార్, శివ, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ట్రిపుల్‌ఐటీలో జిల్లా విద్యార్థులు

అధిక సీట్లు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** బాల్యం నుంచే విద్యార్థులు మంచి అలవాట్లు, క్రమశిక్షణ, సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, నైతిక విలువలు, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల--ఆరోగ్య జాతర', మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ పోషణ్ మాసం కార్యక్రమాలను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా పోషణ్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ఫుడ్ స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. పౌష్టికాహారం, సమతుల ఆహారం ప్రాధాన్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం పీఎం శ్రీ పాఠశాలలోని సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో దిగారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని ప్రారంభించి, విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఆరోగ్య పాఠశాల, ఆరోగ్య జాతర కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూ మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి సాగు, విక్రయం లేదా వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా విద్యార్థులు బాసర ట్రిపుల్‌ఐటీలో అధిక సంఖ్యలో సీట్లు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలని అన్నారు. కంప్యూటర్ విద్య, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పోషణ్ మాసం సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్యాబోధనతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల పోస్టులను త్వరలోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, పరిశుభ్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రదర్శించిన నాటికలు, పాటలు, ఉపన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోషణ్ మాసం ద్వారా లబ్ధి పొందిన మహిళలు తమ అనుభవాలను, అభిప్రాయాలను వేదికపై పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, సర్పంచ్ రాజన్న, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ సాయికిరణ్, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లు, సీడీపీవోలు సురేఖ, సౌందర్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం తలమడుగు మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయకుడిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి పూజలు చేసి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ మోహన్, ఉత్సవ నిర్వాహకులు, మీడియా ప్రతినిధులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోరింటకుంట తండాలో తమిళనాడు మంత్రి పర్యటన

పట్టు సాగుపై అధ్యయనం.. రైతులతో ముచ్చట





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 19 :** తలకొండపల్లి మండలం కోరింటకుంట తండాలో శనివారం తమిళనాడు వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి పి. మతన్ రాజా, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి పర్యటించారు. తెలంగాణలో సాగుతున్న పట్టు పురుగు పెంపకం, ఆధునిక సాగు విధానాలను పరిశీలించేందుకు మంత్రి తండాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీత నరసింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ మంత్రి పి. మతన్ రాజా, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. పట్టు పురుగు సాగులో తెలంగాణ రైతులు అనుసరిస్తున్న ఆధునిక విధానాలు, ఉత్పత్తి విధానం, రైతులకు అందుతున్న అవకాశాలను మంత్రి పరిశీలించారు. వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, రైతులకు ఆధునిక సాంకేతికత అందుబాటులోకి తీసుకురావడంపై ఈ పర్యటనలో చర్చ జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం అందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి పి. మతన్ రాజా మాట్లాడుతూ, తెలంగాణలో రైతులు అవలంబిస్తున్న పట్టు సాగు పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించడం, వాటి గురించి తెలుసుకోవడం తమ పర్యటన ఉద్దేశమని తెలిపారు. రైతుల అనుభవాలు, ఆధునిక సాగు విధానాలు తమ రాష్ట్రానికి కూడా ఉపయోగపడేలా అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతుల ు, తండావాసులు పాల్గొన్నారు.

## కబడ్డీ జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు విశేష స్పందన



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్) :** కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ధర్మయ్య కరుణాకర్ రెడ్డి లు తెలిపారు. ఎంపిక పోటీలకు ఆతిథ్యమిచ్చిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ ప్రిన్సిపాల్ సత్యం, వ్యాయామ ఉపాధ్యాయులు, దాసరి రమేష్, ప్రణయ్, దాసరి ప్రసాద్, ఆలేటి సంపత్, గెల్లు మధుకర్ యాదవ్, మహమ్మద్ షఫీ, కిషోర్, రాజేందర్ ప్రసాద్, శివ, పిట్ట భాస్కర్ తదితరులున్నారు.ం

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 లోకల్ గైడ్:** గణపయ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నరసింహారెడ్డి ఆకాంక్షించారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సిపిఐ మండల కార్యాలయం పరిధిలోని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మీసాల బ్రదర్స్ కె విజయ్ ఆనంద్ గౌడ్, జై సదానంద గౌడ్, జే ఆనంద్ గౌడ్ సిపిఐ కాటేదాన్ శాఖ కార్యదర్శి శ్రీరాములు, రత్లావత్ బిక్షపతి నాయక్, మధు శీను, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

# గణిత బోధనలో నూతన విధానాలు అవసరం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్18(లోకల్ గైడ్ న్యూస్) :** గణితాన్ని విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా బోధించేందుకు నూతన విధానాలను అనుసరించాలని కాకతీయ విశ్వవిద్యాలయం గణిత విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడు ఆచార్య మల్లారెడ్డి అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంటిటీఎస్ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. గణితాన్ని కేవలం పాఠ్యాంశంగా కాకుండా ఆచరణాత్మకంగా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఐఐటీ హైదరాబాద్ ఆచార్యులు సుకుమార్ మాట్లాడుతూ సాంకేతిక సాధనాలను వినియోగిస్తూ గణిత బోధనను మరింత ప్రభావవంతంగా చేయవచ్చన్నారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం ఆచార్యులు గాయత్రి మాట్లాడుతూ తరగతి గదిలో విద్యార్థుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం. రెహమాన్ మాట్లాడుతూ గణితంపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేలా బోధన సాగాలని, సులభమైన పద్ధతుల్లో గణితాన్ని విద్యార్థులకు చేరువ చేయాలని అన్నారు. కోఆర్డినేటర్ డాక్టర్ నాగయ్య మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు విద్యార్థులకు కొత్త బోధనా పద్ధతులను పరిచయం చేస్తాయని తెలిపారు.కార్యక్రమంలో గణిత విభాగం అధ్యాపకులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ.
- దాడిలో తీవ్రంగా గాయపడిన మాదిగలను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.
- యాలాల్ మండలం గంగసారం గ్రామంలో ఘటన.



**లోకల్ గైడ్/తాండూర్:** వికారాబాద్ జిల్లా, యాలాల్ మండల పరిధిలోని గంగసారం గ్రామానికి చెందిన మాదిగలను, అదే గ్రామానికి చెందిన కొంతమంది బీసీ (ముదిరాజు) లు కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలనీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు మాట్లాడుతూ... యాలాల్ మండలం గంగసారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వినాయక నిమజ్జనం సమయంలో అదే గ్రామానికి చెందిన బీసీ ముదిరాజ్ కులానికి చెందిన వాళ్ళు, వినాయక నిమజ్జనం వద్దకు మాదిగలు రావద్దనీ, మీరు కులం తక్కువ కొడుకులని, హరిజన ఆనంద్, హరిజన శివ కుమార్, హరిజన వీరేశం,హరిజన భరత్, హరిజన లక్ష్మీ ఎస్సీ మాదిగలను కులం పేరుతో దూషించి గొడవకు దిగి మాదిగ యువకులపై, మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో గాయపడి తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్న బాధితులను పరామర్శించి, మనోధైర్యం ఇవ్వడం జరిగింది అన్నారు. అయితే, మాదిగలపై బీసీ ముదిరాజ్ లు మాదిగలను తక్కువ చూపుతో చూడటమే కాకుండా...కుల వివక్షను చూపిస్తూ, అనేక సందర్భాల్లో మాదిగలపై దాడులు కూడా చేశారని బాధితులు తెలిపారని అన్నారు.ఇది మొదటి సారి కాదని దాదాపు నాలుగు సార్లు అవుతుంది అని తెలిపారు. ఈ మేరకు,యాలాల్ ఎస్సై, డిఎస్పితో మాట్లాడి బీసీ ముదిరాజు నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గంగాసారం గ్రామస్థులు నర్సింలు, శివకుమార్, శ్రీనివాస్ శ్రీనివాస్, జనార్దన్, వీరప్ప, శ్రీను, ఆనంద్,పెద్ద నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## మిస్‌ఫైర్‌కు బలైన ఏఆర్ ఆర్ఐ..

## శాంతినగర్‌లో అంత్యక్రియలు

సర్వీస్ రివాల్వర్ మిస్‌ఫైర్‌తో విధుల్లోనే విషాదాంతం.. స్వగ్రామం శాంతినగర్‌లో పోలీసు లాంఛనాలతో అంతిమ వీడ్కోలు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్)** : విధి నిర్వహణలో చోటుచేసుకున్న సర్వీస్ రివాల్వర్ మిస్‌ఫైర్ ఘటనలో మృతిచెందిన నిజామాబాద్ ఏఆర్ ఆర్ఐ హనుమకొండ సతీష్ (40) కు శనివారం స్వగ్రామమైన కారేపల్లి మండలం శాంతినగర్‌లో పోలీసు లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. పోలీసు అధికారులు, సిబ్బంది, బంధువులు, గ్రామస్థుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం విధుల్లో భాగంగా రైఫిల్‌ను శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు సర్వీస్ రివాల్వర్ మిస్‌ఫైర్ కావడంతో బుల్లెట్ తగిలి సతీష్ అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసిందే. విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోవడంతో సతీష్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. శనివారం శాంతినగర్‌లో నిర్వహించిన అంత్యక్రియలకు నిజామాబాద్ ఏఆర్ ఏసీపీ బి. కృష్ణ, ఏఆర్ ఆర్ఐ అడ్మిన్ డి. హరికుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది హాజరయ్యారు. పోలీసు లాంఛనాలతో గౌరవ వందనం సమర్పించి సతీష్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. విధి నిర్వహణలో నిబంధనలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసిన సతీష్ సేవలను పోలీసుశాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి అందాల్సిన ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సతీష్‌కు భార్య కళ్యాణి, కుమార్తె చర్విక (14), కుమారుడు ప్రహన్సార్య (11) ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారి రోదనలు పలువురిని కలచివేశాయి. ఈ కార్యక్రమంలో సీఐలు హనుమకొండ వెంకటేశ్వర్లు, తాటిపాముల సురేష్, పెద్దబోయిన ఉమాశంకర్, అడపా పుల్లారావు, హనుమకొండ రమేష్, గుడిపూడి తిరుమలరావుతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది, బంధువులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19( లోకల్ గైడ్) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ తారామతి పెట్ గ్రామానికి చెందిన అచ్చిన శ్రీవాణి కి 60 వేల రూపాయలు, ఇబ్రహీంపట్నం మండల్ పోల్కంపల్లి గ్రామానికి చెందిన గుండ్ల విక్రమ్ కి 60 వేల రూపాయల,చెక్కులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరు చేయించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి లబ్ధిదారులకు ఈరోజు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో విజిలెన్స్ దాడులు....






**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ ) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని పలు విద్యాసంస్థల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. ఇబ్రహీంపట్నంలోని గురునానక్ యూనివర్సిటీలో శనివారం ఉదయం నుంచి అధికారులు సోదాలు, తనిఖీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల వాస్తవ సంఖ్య, అడ్మిషన్ల వివరాలు, కళాశాల రికార్డులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రికార్డులు ఉన్నాయా..? అడ్మిషన్లలో, స్కాలర్‌షిప్‌ల మంజూరులో, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన వివరాల్లో ఏమైనా వ్యత్యాసాలు, అవకతవకలు ఉన్నాయా..? అనే అంశాలపై అధికారులు లోతుగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం సమర్పించిన వివరాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు పొంతన ఉందా, లేదా అనే కోణంలో విచారణ జరుగుతోంది. ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఆమనగల్లు అభివృద్ధికి రూ.2 కోట్లతో సీసీ రోడ్లు

నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి







**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 19 :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డుల్లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శనివారం శ్రీకాంత్ కాలనీలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. నగరాభివృద్ధి నిధులతో చేపట్టనున్న పనుల్లో 8వ వార్డు సంకటోనిపల్లి బీసీ కాలనీకి రూ.40 లక్షలు, 9వ వార్డు శ్రీకాంత్ కాలనీకి రూ.40 లక్షలు, 11వ వార్డు పద్మశాలినగర్‌కు రూ.30 లక్షలు, 12వ వార్డుకు రూ.40 లక్షలు, 10వ వార్డు విట్టాయిపల్లి--పెంట తండాకు రూ.50 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఆమనగల్లు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీల్లో రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్యా నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతా నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, ఎస్‌హెచ్ ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ప్రజాప్రతినిధులు, కార్యక్రమంలో ఎస్సై సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు నరసింహ, మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కౌన్సిలర్లు ఎర్రవోలు మహేష్, యనమల రమేష్, కోగూర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, నాగిళ్ల జగన్, మొక్తాల వెంకటయ్య, దుద్దు ఆంజనేయులు, కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, చుక్క అల్లాజీ గౌడ్, కండె భాస్కర్, మున్సిపల్ ఏఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఆమనగల్లు ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సంతోష్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంధ్యానగర్ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించండి

కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి



**గండిపేట, సెప్టెంబర్ 19 లోకల్ గైడ్:** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగీరు ,సంధ్యానగర్ కాలనీలో తాగు మంచినీటి సమస్యను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో అరె మైసమ్మ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. మా కాలనీ లో చాలా రోజుల నుంచి తాగు నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు కాలనీ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## తులేకలాన్ (పెత్తుల్ల)విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని "ఏ డి" కి వినతిపత్రం



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19( లోకల్ గైడ్ ) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ (టీ జీ స్ పి డీ సీ ల్ ) ఏడి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, తులేకలాన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అచ్చన శివ శంకర్ మాట్లాడుతూ, గ్రామంలోని సీసీ రోడ్డు వద్ద రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా తక్కువ ఎత్తులో ఉన్నాయని, గతంలో విద్యుత్ షాక్‌తో రెండు మూగజీవాలు మరణించాయని తెలిపారు. పిల్లలకు మరియు ప్రజలకు ప్రమాదం జరగకుండా ఆ ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు పెంచి కాంక్రీట్ బేస్మెంట్లు నిర్మించాలని కోరారు. అలాగే గ్రామంలో విరిగిపోయే స్థితిలో ఉండి, రహదారికి అడ్డంగా ఉన్న 20 పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు కోడూరి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ సంజీవ, కాంగ్రెస్ నాయకులు పంబలి ప్రభు, బత్తుల శ్రీనివాస్, కోడూరి జంగయ్య, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేషా మీ చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలి.

రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పి. అర్చన జయప్రకాష్.

శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఘనంగా వినాయకుడి పూజ, అన్న ప్రసాద కార్యక్రమం.







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్):** విఘ్నేషా....మీ చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పి. అర్చనా జయప్రకాష్ వేడుకొన్నారు. గణపతి నవరాత్రులు భాగంగా శివరాంపల్లి ప్రశాంత్ కాలనీ పొదుపు ఆధ్వర్యంలో నిర్వహించినగణపయ్య పూజలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొదుపు సంఘం కార్యవర్గ సభ్యులు ఆర్ కమలేష్ కుమార్, ఎన్ శేఖర్, కె గణేష్, సిద్ధం శ్రీనివాస్, డి ఆంజనేయులు, పి వెంకటేష్, కే శ్రీనివాస్, మల్లేష్, వెంకటేశ్వర్లు, ఎన్.నరసింహ, మల్లికార్జున్ గౌడ్ ఇతర సభ్యులు వారిని శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు కుమార్ వారిని తీర్థప్రసాదులతో ఆశీర్వదించారు. అనంతరం అన్నప్రసాదాన్ని ప్రధానం చేశారు. అదేవిధంగా ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గగన్ పహాడ్ యాదయ్య, పో రెడ్డి ధర్మారెడ్డి, ఎస్ దుర్గేష్ తదితరులు ఈ పూజలో పాల్గొని తీర్థ ప్రసాదలను స్వీకరించారు. అనంతరం భక్తులు ఆటపాటలతో ఘణపయ్యను కొలిచారు. కే గణేష్, పి వెంకటేష్ దంపతులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించారు.

## జూడో క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** రాయపూర్‌లో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ (గ్రా+ఫీ×) అండర్-18 సెంట్రలైజ్డ్ సెలక్షన్ ట్రయల్స్‌లో రాణించి, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ జూడో క్రీడాకారులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అభినందించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరో వేదికగా డిసెంబర్ 3 నుంచి 8 వరకు జరగనున్న 'ఐఎస్ఎఫ్ జిమ్నాసియాడ్-2026' టోర్నమెంట్‌కు భారత జట్టుకు ఎంపికైన మోటం హర్షవర్ధన్‌తో పాటు, సెలక్షన్ ట్రయల్స్‌లో మూడో స్థానం సాధించిన రామావత్ తరుణ్‌లను కలెక్టర్ శాలువ, మెమెంటో, ప్రశంస పత్రం అందజేసిశాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై అద్భుత ప్రతిభ కనబరిచి దేశం, రాష్ట్రంతో పాటు ఆదిలాబాద్ జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా క్రీడాకారుల డైట్, శిక్షణా శిబిరాలు, ప్రయాణ ఖర్చుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనకు పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో ఏ. దయానంద రెడ్డి, జూడో శిక్షకుడు నంగునూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఆధ్యాత్మికతతో అలరించిన శ్రీనివాస కల్యాణోత్సవం..

శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి..

నవరాత్రి వేడుకల్లో భాగంగా గణనాథుడిగా ప్రత్యేక పూజలు..

వేంకటేశ్వరుడి కృప ప్రజలపై ఉండాలని మల్‌రెడ్డి రంగారెడ్డి ఆకాంక్ష...







**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 ( లోకల్ గైడ్ ) :** శ్రీనివాసుని కృపతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గారు ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నంలో" జేఆర్ ఫ్రెండ్స్ " అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి మల్‌రెడ్డి హాజరయ్యారు. జేఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే... లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని తిరుమల సంప్రదాయాలను అనుసరిస్తూ, వేదపండితులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు శ్రీనివాసుడి సేవలో తరించిన ఎమ్మెల్యే.. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో నిర్వహించిన జేఆర్ ఫ్రెండ్స్‌ను అభినందించిన మల్‌రెడ్డి.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్. మాజీజడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్,రాచర్ల వెంకటేశ్వర్లు... కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గౌస్ పాషా.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కురుమ మంగమ్మ.కౌన్సిలర్స్ నీలం భాను బాబు.దారు రాఘవేందర్...దొంతరమోని భార్గవి రాజు. ఇందూరి శీను,రామదాస్ నాయక్.మార్కెట్ డైరక్టర్ మహేష్ గౌడ్ , బుగ్గ రాములు .కోడూరు రమేష్..చిన్నమోని రమేష..అయాన్.ఇమ్రాన్.తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన న్యాయమూర్తి

వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్19(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ జిల్లా నర్సంపేటలోని ప్రత్యేక మహిళా జైలును సందర్శించారు.ఈ సందర్భంగా జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, న్యాయ సహాయం తదితర అంశాలను పరిశీలించి, మహిళా ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం యొక్క నాణ్యత, పరిమాణం,పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి, ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా త్రైమాసిక నివేదికకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.అనంతరం నర్సంపేట కోర్టు ప్రాంగణాన్ని కూడా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, కార్యదర్శి సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా న్యాయ సేవల ప్రాధాన్యత, లోక్ అదాలత్‌లు, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలపై న్యాయవాదులు, కక్షిదారులకు అవగాహన కల్పించాలని సంబంధిత న్యాయాధికారులకు సూచించారు.కక్షిదారులు, న్యాయవాదులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్ ప్రయోజనాలు, కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునే అవకాశాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సేవలు అవసరమైన ప్రతి ఒక్కరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి కందుకూరి పూజ, నర్సంపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రతీక్ సిహాగ్, న్యాయమూర్తులు ఎం.డి.యూసుఫ్, పి.గిరిధర్ ,జైలు సూపరింటెండెంట్ స్రవంతి, జైలు సిబ్బంది, జైలు సందర్శక న్యాయవాది సునీత, ప్యానెల్ న్యాయవాది డి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్‌లో నిర్మాణంపై ఇరిగేషన్ శాఖ కొరడాలి






**ఇబ్రహీంపట్నం / ఆదిభట్ల,సెప్టెంబర్ 19 ( లోకల్ గైడ్ ) :** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాందాస్‌పల్లి గ్రామంలో తనరా వ్యాలీ వెంచర్‌లో చేపట్టిన నిర్మాణంపై ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. చెరువు బఫర్ పరిధిలో సుమారు 30 అడుగుల వెడల్పుతో దాదాపు 100 మీటర్ల పొడవున ప్రహరీ నిర్మించారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు స్థలాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులు మరియు నిర్మాణ పరిస్థితిని పరిశీలించినట్లు సమాచారం. నిబంధనలకు అనుగుణంగా లేని నిర్మాణంగా గుర్తించడంతో దానిని తొలగించాలని వెంచర్ నిర్వాహకులకు స్పష్టం చేశారు. అధికారుల ఆదేశాలతో ఇప్పటికే ప్రహరీ తొలగింపు పనులు చేపట్టినట్లు చేపట్టారు. ఇదే సమయంలో బఫర్ పరిధిలో నిర్మాణానికి అనుమతులు ఏ విధంగా లభించాయనే అంశంపైనా అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. వెంచర్ పరిధిలో మరే ఇతర నిర్మాణాలు కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయా? సంబంధిత అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# డిసెంబర్ 1,2,3, తేదీల్లో చలో ఢిల్లీ




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 1,2,3 తేదీల్లో జరుగు చలో ఢిల్లీలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి,జిల్లా కార్యదర్శి యం.డి.సలీమ్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాట సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేసి బానిసలుగా చేస్తుందని ఆరోపించారు . 8 గంటల పని విధానాన్ని 12 గంటలు చేయడం అన్యాయమని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు . కనీస వేతనాల సలహా మండలి లో కార్మికుల పక్షాన పోరాడే సిఐటియు ఏఐటిసి లాంటి సంఘాలను మినాయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కల్పించకుండా 300 మందికి పైగా ఉన్న పరిశ్రమలలోనే యూనియన్లకు అనుమతి ఉంటుందని కొద్దిమంది పనిచేసే పరిశ్రమల కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడానికి ఖండిస్తూ చలో పార్లమెంట్ లక్ష జెండాలతో ఢిల్లీ మహా ధర్నా నిర్వహించడానికి డిసెంబర్ 1 2 3 తేదీలలో చలో ఢిల్లీ జరుగుతుందని నల్గొండ జిల్లా నుండి వందలాది మంది వెళ్లడానికి ముందే టికెట్లు బుక్ చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ జిల్లా కోశాధికారి ప్రమీల జిల్లా ఉపాధ్యక్షులు డబ్బీకార్ మల్లేష్ దండెంపల్లి సత్తయ్య మల్లు గౌతంరెడ్డి చింతపల్లి బయన్న సహాయ కార్యదర్శిలు పెంజర్ల సైదులు అవుట రవీందర్ ఏర్పుల యాదయ్య డి రవి నాయక్ ఎస్.కె బషీర్ జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, భీమగాని గణేష్ ఒంటెపాక వెంకటేశ్వర్లు,మారం దయానంద్, పొన్న అంజయ్య ఏదుల సునీత జేరిపోతుల ధనంజయ్ వరికుప్పల ముత్యాలు అద్దంకి నరసింహ సైదాచారి తదితరులు పాల్గొన్నారు .

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 32వ వార్డు, 34వ, వార్డు,22వ వార్డు, లలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఈ సందర్భంగా భక్తులు, ప్రజలకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అదేవిధంగా గణనాధునికి భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు, అన్నదానం, కుంకుమ పూజ మహోన్నతమైన సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ఎంతో పుణ్యకార్యమని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబానికి ఆ యొక్క గణనాథుని దివ్య ఆశీస్సులు ఎప్పుడూ అందుతాయని వారి యొక్క కుటుంబం మరి ఎప్పుడు దినదిన అభివృద్ధి చెందుతూ ఉంటుందని చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ పేర్కొన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి ఆహ్వానించిన వార్డు కమిటీ సభ్యులందరికీ, ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ యూత్ సభ్యులు శాలువలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమలలో 22వ వార్డు కౌన్సిలర్ పద్మం ధనలక్ష్మి ప్రవీణ్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జమీల్, 34వ వార్డు యూత్ సభ్యులు రాజీవ్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళామణులు భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో ఘనంగా రాధాష్టమి వేడుకలు



**అత్తా పూర్ , సెప్టెంబర్ 19( లోకల్ గైడ్ ) :** అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయంలో శనివారం రాధాష్టమి వేడుకలను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాధారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం మంగళహారతితో ప్రారంభమైన వేడుకల్లో గురుపూజ, శృంగార దర్శన హారతి, శ్రీమతి రాధారాణి లీలలపై ప్రత్యేక ప్రవచనం నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు మహా అభిషేకం చేపట్టారు. మధ్యాహ్నం రాజభోగ హారతి అనంతరం భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు. రాధాష్టమి వేడుకలకు సుమారు 10 వేల మంది భక్తులు, సందర్శకులు హాజరయ్యేలా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు మహాప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## బఫర్ జోన్‌లో నిర్మాణంపై ఇరిగేషన్ శాఖ కొరడాలి






**ఇబ్రహీంపట్నం / ఆదిభట్ల,సెప్టెంబర్ 19 ( లోకల్ గైడ్ ) :** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాందాస్‌పల్లి గ్రామంలో తనరా వ్యాలీ వెంచర్‌లో చేపట్టిన నిర్మాణంపై ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. చెరువు బఫర్ పరిధిలో సుమారు 30 అడుగుల వెడల్పుతో దాదాపు 100 మీటర్ల పొడవున ప్రహరీ నిర్మించారని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన ఇరిగేషన్ అధికారులు స్థలాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులు మరియు నిర్మాణ పరిస్థితిని పరిశీలించినట్లు సమాచారం. నిబంధనలకు అనుగుణంగా లేని నిర్మాణంగా గుర్తించడంతో దానిని తొలగించాలని వెంచర్ నిర్వాహకులకు స్పష్టం చేశారు. అధికారుల ఆదేశాలతో ఇప్పటికే ప్రహరీ తొలగింపు పనులు చేపట్టినట్లు చేపట్టారు. ఇదే సమయంలో బఫర్ పరిధిలో నిర్మాణానికి అనుమతులు ఏ విధంగా లభించాయనే అంశంపైనా అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. వెంచర్ పరిధిలో మరే ఇతర నిర్మాణాలు కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయా? సంబంధిత అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు




**ఖమ్మం: లోకల్ గైడ్:** ఖమ్మం: నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి . ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ శ్రీ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు . వినాయకుడు జ్ఞానానికి , విజయానికి ప్రతీక అని , విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.యస్ రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ , ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు . గణపతి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిమయ వాతావరణంలో పూజలు నిర్వహించారు .దచివరిగా అందరూ గణపతి బప్పా మోరియా నినాదాలతో స్వామివారి ఆశీస్సులు పొందారు . విద్యార్థుల విద్యాభివృద్ధి , సంస్థ ప్రగతి మరియు సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .

# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:**
**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**
**మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యుల తో సమన్వయ సమావేశం**



**పెద్దపల్లి, సెప్టెంబర్, 19:( లోకల్ గైడ్ ) :** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పెద్దపల్లి పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో, ఉత్సాహ కమిటీ సభ్యులతో, అన్ని సంబందిత ప్రభుత్వ శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పోలీస్ అధికారులు, తహసీల్దార్ (వీ=ా), మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ ఏఈఈ, మత్స్యశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు మరియు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు నిమజ్జన శోభాయాత్ర సమయంలో క్రమశిక్షణ పాటించాలని, నిర్ణయించిన మార్గాలు మరియు నిబంధనలకు అనుగుణంగా శోభాయాత్ర నిర్వహించాలని సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

మినీ ట్యాంక్ బండ్ నిమజ్జన ప్రాంతం పరిశీలన

సమావేశం అనంతరం డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు మినీ ట్యాంక్ బండ్ నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు ప్రమాదవశాత్తు నీటిలోకి వెళ్లకుండా అవసరమైన బారికేడింగ్, లైటింగ్, పోలీస్ బందోబస్తు, రాకపోకల నియంత్రణ, విద్యుత్ భద్రత వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా రక్షణ చర్యలు, అవసరమైన సిబ్బంది మరియు ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, వాహనాల రాకపోకలు, అత్యవసర వాహనాలకు మార్గం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు నిర్ణయించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, భక్తులు, మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేపడుతున్నట్లు డీసీపీ తెలిపారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం
# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల

**పిల్లల హక్కులు, పోక్సో చట్టంపై ప్రతి ఉపాధ్యాయుడికి అవగాహన అవసరం**
**పిల్లల్లో ప్రవర్తనా మార్పులను గుర్తించి, సమస్యలను ముందుగానే పరిష్కరించాలి**
**మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**మిషన్ బాల సురక్ష--శిక్షా, న్యాయ 2026లో భాగంగా ఉపాధ్యాయులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం**




**పెద్దపల్లి, సెప్టెంబర్ 19:(లోకల్ గైడ్ ) :** పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మిషన్ బాల సురక్ష--శిక్షా, న్యాయ 2026లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిల్లల హక్కులపై వన్ డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్న రాణి, డీసీపీ రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం (మీూఖ) కుదుర్చుకున్నాయని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలల్లో ఉపాధ్యాయులతో గడుపుతారని, కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులతో పంచుకోలేని సమస్యలను కూడా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు.చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు పిల్లలను రక్షించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. పిల్లలపై నేరాలకు పాల్పడే వారిలో ఎక్కువ మంది వారికి తెలిసినవారే ఉండే అవకాశం ఉన్నందున, పిల్లల భద్రత విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి

పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడిక, రక్షణ, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని జిల్లా జడ్జి తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం (ఞూజూూ ాూష్) గురించి, బాలురు, బాలికలకు లభించే చట్టపరమైన రక్షణలు, న్యాయపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.పిల్లలు అకస్మాత్తుగా మౌనంగా ఉండటం, చురుగ్గా లేకపోవడం వంటి ప్రవర్తనా మార్పులను ఉపాధ్యాయులు గుర్తించాలని తెలిపారు. పిల్లల సమస్యలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం ద్వారా వారిని రక్షించవచ్చన్నారు.పాఠశాలల్లో పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, విద్యార్థుల స్నేహితుల వలయాన్ని కూడా గమనించాలని సూచించారు. పిల్లలతో శరీర మార్పులు, లైంగిక అంశాలు, మంచి స్పర్శ--చెడు స్పర్శ (+శీశీస ం శీబఎష్ట్ర--దీఱస ంశీబఎష్ట్ర) వంటి అంశాలపై తల్లిదండ్రులు ఇంటి నుంచే చర్చించి, వారికి అవసరమైన భద్రతా సూత్రాలను నేర్పించాలని తెలిపారు.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక స్థితిని కూడా గమనించాలని, కార్యక్రమంలో పొందిన అవగాహనను తమ పాఠశాలల్లోని తోటి ఉపాధ్యాయులకు కూడా విస్తరించాలని సూచించారు.

మాదకద్రవ్యాల నివారణపై అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ రాంరెడ్డి

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని డీసీపీ రాంరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో 6, 7, 8వ తరగతుల విద్యార్థుల్లో కూడా కొన్ని రకాల వ్యసనాల ప్రభావం కనిపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన సంకేతాలు, అనుమానాలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు 112 నంబర్‌కు సమాచారం అందించి అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా తీసుకుని, పాఠశాలలకు వెళ్లిన అనంతరం తోటి ఉపాధ్యాయులకు కూడా బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని డీసీపీ కోరారు.

“జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్” పోస్టర్ ఆవిష్కరణ

అనంతరం సాధన సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన “జేబర =అస్త్రష్ట్రం టశీతీ జష్ట్రఱశ్రీస్త్రతీవఅ” పోస్టర్‌ను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచల ఆవిష్కరించారు. బాలల హక్కులు, వారి రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్‌చార్జి) వి. హన్మంతు, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్, లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత, న్యాయ, పోలీస్, విద్యాశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగసాగర్‌లో దళిత యువకులపై దాడి.

**- బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజాసంఘాల డిమాండ్.**
**- బాధితులకు మెరుగైన వైద్యం, రక్షణ కల్పించాలని విజ్ఞప్తి**



**లోకల్ గైడ్/తాండూర్ :** యాలాల మండలం గంగసాగర్ గ్రామంలో వినాయక నిమజ్జన ఊరేగింపు సందర్భంగా దళిత యువకులపై దాడినీ ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, పీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పి. ఆనంద్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణేష్ ఊరేగింపులో డీజే ముందు దళిత యువకులు డ్యాన్స్ చేయడం, చందాల విషయంలో వివాదం కారణంగా కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితులకు మెరుగైన ఉచిత వైద్యం, తగిన పరిహారం అందించాలని, గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా బాధిత కుటుంబాలకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు. ముఖ్యంగా ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మల్లేశం, గంగసాగర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలి

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు అధికంగా ఉన్న పాఠశాలల నుంచి ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావు తెలిపారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ కింద కేటాయించిన ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలల నుంచి విధుల నుంచి రిలీవ్ చేసి, కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయకుండా కేటాయించిన ఉపాధ్యాయులను విధుల నుంచి రిలీవ్ చేయని 83 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలను ఎలాంటి సముచిత కారణం లేకుండా ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం తదుపరి విభాగీయ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి స్పష్టం చేశారు. పాఠశాలల్లో విద్యాబోధనకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ఉపాధ్యాయుల అందుబాటును సమతుల్యం చేయడం, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## పంటలకు పంట బీమాను వర్తింపచేయాలి

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
**ఇప్పటికే 80% మేరా పంటలు ఎండిపోతున్నాయి**
**గ్రామాల వారిగా పంట నష్టంపై అంచనా వేసి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలి**




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కాలం సరిగా లేక అన్ని వర్గాల రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా రైతులు తమ పంటలను నష్టపోయారని, ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యేడు సరైన సమయంలో వర్షాలు పడక, పంటలకు సరిపడా నీళ్లు లేక ఇప్పటికీ సుమారు 80% మేరా పంటలు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు మరింత అడుగంటుతే వరి పంట కూడా పండే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలినో పరిస్థితి నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవవలసిన అవసరం ఉందని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పంటల సాగుపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పంటల నష్టం పై అంచనా వేసి రైతులకు తగిన ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పంట బీమా తక్షణ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని ప్రాంతాలలో మొక్కజొన్న పంట పూర్తిగా ఎండిపోయిందని, వర్షంపై ఆధారపడి పంటలు స్థాయిలో సాగు కాలేదని చెప్పారు. రానున్న యాసంగి పంటలకైనా విత్తనాలు, ఎరువులు పెద్ద మొత్తంలో రైతులకు అందించాలని కోరారు. ఎలినో ప్రభావం ఎదుర్కొనే విధంగా రైతులకు సలహాలు సూచనలు చేసి వాతావరణానికి అనుకూలంగా పంటలు వేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ప్రతి పంటకు మద్దతు ధర వచ్చే విధంగా, సకాలంలో పంటకు తగిన డబ్బులు అదే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని సూచించారు. రైతు బంధు నిధులను సైతం సకాలంలో విడుదల చేసి రైతుకు అండగా ఉండాలని ఆకాంక్షించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ఆదర్శ్ నగర్ గణనాథ మండపం వద్ద సేవా సంకల్ప్ అభియాన్...

### చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ...





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ యూత్ అసోసియేషన్ గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, వెయ్యి మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా చింతకింది గోవర్ధన్ గౌడ్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇది ఆదర్శంగా తీసుకుని బిజెపి నాయకులు, మోడీ అభిమానులు వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం చింతకింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ పేరిట అన్న ప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆదర్శ్ నగర్ కాలనీ యూత్, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్, ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపాల వద్ద దాదాపు 6 వెల మందికి పైగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్రరావు, నాగేశ్వరరావు, రంగా గౌడ్, బెజగం కేశవులు, పుట్ట వినయకుమార్ గౌడ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ నాయి, రవీందర్ రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాసరావు, అరుణ్ గౌడ్, డాకయ్య గౌడ్, కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



**నారాయణపేట సెప్టెంబర్ 19:** గణేష్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ ఒకప్రకటనలో కోరారు.ఆది దేవుడు గణపతిని శ్రద్ధతో పూజిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని అన్నారు.ప్రతిష్టించిన అప్పటినుంచి నిమజ్జనం వరకు నిష్ఠతో పూజించాలన్నారు.ప్రతి రోజూ భజన కీర్తనలు చేస్తూ ప్రజల్లో భక్తి నీ పెంపొందించాలని అన్నారు.నిమజ్జనం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో గణేషుడిని గంగమ్మ వడికి చేర్చాలని సూచించారు.

ఫోటో రైట్ అప్:7.నందు నామాజీ

## మధ్యాహ్న భోజనంపై సర్పంచ్ టోనీ నిఘా

### సింగరేణి తెలంగాణ మోడల్ స్కూల్‌లో భోజన నాణ్యత పరిశీలన.. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనంపై సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ప్రత్యేక దృష్టి సారించారు. సింగరేణి తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఆయన విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. భోజనం నాణ్యత, మెనూ, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించిన సర్పంచ్ టోనీ.. అనంతరం విద్యార్థుల మధ్య కూర్చొని వారితో కలిసి భోజనం చేశారు. “భోజనం ఎలా ఉంది? ప్రతిరోజూ సక్రమంగా అందుతోందా?” అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోందని సర్పంచ్ టోనీ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. “మన పిల్లల ఆరోగ్యం.. మనందరి బాధ్యత. మంచి చదువుతో పాటు పౌష్టికాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం” అని టోనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీ. నెహ్రూ, ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాం పల్లి పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభం.




**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** 70వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల స్థాయి వాలీబాల్ కబడ్డీ ఖో ఖో. టోర్నమెంట్ కం సెలక్షన్ జెడ్పిహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాలలో ప్రారంభించారు. కబడ్డీ కోకో వాలీబాల్ తదితర పోటీల్లో 125 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శీను నాయక్ ప్రారంభించారు ప్రారంభించారు. వ్యాయామ మండల ఇన్చార్జి కే.గాంగ్య నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు బాలస్వామి రెడ్డి రంగారెడ్డి, జ్యోతి, ఉపాధ్యాయ సంఘ నాయకులు, సుదర్శన, జనార్ధన్ చారి, వెంకటయ్య,ప్రైవేట్ పాఠశాల ప్రైవేటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రకాష్, వెంకట్, తరుణ్, మహేందర్, మహేష్, పాల్గొన్నారు. వాలీబాల్ క్రియల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం మండల ఇన్చార్జులు బహుమతులు ఉత్సవం చేశారు. వర్షం కారణంగా క్రీడలు మిగిలిన జట్లకు క్రీడలు సోమవారం ఉంటాయని తెలియజేశారు

## ఆసిఫాబాద్,వాంకిడి పోలీస్ స్టేషన్ లను సందర్శించిన డిఐజి....



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,మహిళల భద్రత,ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి కాళేశ్వరం జోన్-1డిఐజి అంబర్ కిషోర్ ఝా పోలీసు అధికారులకు సూచించారు.ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్,వాంకిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు,రికార్డులు,కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు.జిల్లా ఎస్పి నితికా పంత్ పుష్పగుచ్ఛం అందించి డిఐజి కి స్వాగతం పలికారు.అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.పోలీస్ అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి వాటిని ఎల్లప్పుడు పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు.వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచడంతో పాటు,వాటికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేసి నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,రికార్డులు,ఫైళ్లు,పత్రాలను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాల కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు,పెండింగ్‌లో ఉన్న విచారణ కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు.ఆయా కేసుల్లో దర్యాప్తు పురోగతి,కేసుల ప్రస్తుత స్థితి,నిందితుల అరెస్టులు,పెండింగ్‌లో ఉన్న కేసులు,కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించి,వారి శాఖాపరమైన అవసరాలు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని,నేరాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,అన్ని ఆధారాలను సేకరించాలని అధికారులకు సూచించారు.పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,న్యాయస్థానాల్లో కేసుల పురోగతికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహిళలు,బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు,ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు,సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

షాద్ నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో అన్నదాన

కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

పెద్ద ఎత్తున పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: పట్టణంలోని పలు కాలనీల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి కాలనీ, రతన్ కాలనీ, ఆనంద్ నగర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, సాంభశివా కాలనీ, భజనకోట, రామ్‌నగర్ కాలనీతో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని పలు వినాయక మండపాలను సందర్శించారు. మండపాల్లో ఏర్పాటుచేసిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించడంతో పాటు కాలనీ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షించారు.గణేశ్ మండపాల వద్ద భక్తుల సందడి, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కాలనీలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ యాదవ్,బీఎస్ సుధీర్,వాణి పాండురంగ రెడ్డి,పిల్లి శారద శేఖర్,మాజీ కౌన్సిలర్లు నందకిషోర్,కనుగు అనంతయ్య,చింటూ ప్రతాప్ రెడ్డి,జూపల్లి శంకర్,పాలమాకుల చెన్నయ్య,చిన్న యాదగిరి,నడికూడ యాదగిరి,పట్టణ నాయకులు ఆలుగడ్డ ప్రవీణ్,కంటెస్టెడ్ కౌన్సిలర్లు రాజేందర్ సింగ్ నక్కల వెంకటేష్ గౌడ్,సలీం,ప్రదీప్ చిలకమర్రి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఈదులపల్లి మాజీ సర్పంచ్ రాజు గౌడ్, మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్,పాత్రికేయులు లక్కాకుల రమేష్ కుమార్, నాయకులు శ్రీకాంత్ గౌడ్, బిలాల్,బంకు శ్రీను, మేకల వెంకటేష్ నడికుడ సంతు యాదవ్, శ్రీనివాస్ గౌడ్,రాఘుమారెడ్డి హరిబాబు బంద వెంకటేష్ అడ్వకేట్ నరేందర్ గుడిపల్లి రవి, ప్రకాష్,మహేశ్వర,ప్రసాద్,కిట్టు చిన్న,వెంకట్ రెడ్డి, సిద్దు బొంతపల్లి వీరయ్య,స్వాతి బేకరీ రఘు,దినేష్ సాగర్, శివ చారి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన....

### నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు... మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి పట్టణం పరిసర ప్రాంతాలకు చెందిన వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే పోచమ్మ చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి,సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్,తహసీల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్,పోలీస్,తదితర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.వినాయక విగ్రహాలు వచ్చే మార్గం,నిమజ్జనం అనంతరం బయటకు వెళ్లే మార్గం,పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు శోభాయాత్ర మార్గంలో ఉన్న గుంతలను తాత్కాలికంగా పూడ్చి,వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్,మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు.ప్రస్తుతం అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేపడుతున్నారని,సబ్ కలెక్టర్ కూడా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.నిమజ్జన ప్రాంతంలో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు.చెరువులో డ్రెడ్జింగ్ ద్వారా లోతును పెంచడంతో పాటు అవసరమైన ఇతర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ తరపున 3షిఫ్టుల్లో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల8వందల వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో నిర్వాహకులు,ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిమజ్జన చెరువులు,నిమజ్జన పాయింట్ల వద్ద చిన్నపిల్లలు,వృద్ధులు,ఈత రాని వ్యక్తులు నీటి వద్దకు వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.గూడెం,గోదావరి,చెన్నూర్ టౌన్,బెల్లంపల్లి,తాండూర్ తదితర ప్రాంతాల్లో కూడా నిమజ్జన ఏర్పాట్లు చేపడుతున్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రధాన నిమజ్జన పాయింట్ల వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో గాజు ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగలు,కేబుల్ వైర్ల ఎత్తును ముందుగానే పరిశీలించి,అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అన్ని నిమజ్జన పాయింట్లను జియో ట్యాగింగ్ చేసి,అధికారులు పగలు,రాత్రి వేళల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ సూచనలు,భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా,శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని డిసిపి కోరారు.డిసిపి వెంట బెల్లంపల్లి టౌన్,రూరల్ సిఐలు కె శ్రీనివాసరావు,సి హెచ్ హనోక్,మున్సిపల్ అధికారులు భుజంగరావు,సునీల్,ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## పిల్లలకు ‘వద్దు’ అని ధైర్యం గా చెప్పడం నేర్పించండి

### అదే వారిని వేధింపుల నుండి రక్షించే మొదటి అడుగు

### జడ్జి బి సాయి మనోజ్ కుమార్



**నారాయణపేట సెప్టెంబర్ 19 :** పిల్లలకు చిన్నప్పటి నుంచే వద్దు అని ధ్యేయంగా చెప్పడం నేర్పించాలని అదే వారిని వేదింపుల నుంచి రక్షించే మొదటి అడుగు అవుతుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ కుమార్ అన్నారు.జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ ఆదేశాల మేరకు శనివారం ధన్వాడ గ్రామంలో కస్తూ ర్బా గాంధీ బాలికా విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆదితిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పు డే ప్రధాన ప్రాథమిక హక్కు లు, పౌర హక్కులు, వినియోగదారుల హక్కులు, స్త్రీ హక్కులు, బాలల హక్కులు, వైకల్యం హక్కులు, స్వేచ్ఛ హక్కు, సమాచార హక్కులు, సీనియర్ సిటిజన్ హక్కులు, ట్రాఫికింగ్ హక్కులు, మహిళా హింస, మానవ హక్కులు మరియు పౌర హక్కులు,అనగా కుల, మత, వర్గ, లింగ లేదా ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రతి పౌరుడికి చట్టం కల్పించే సమాన అవకాశాలు రక్షణ ఉంటాయన్నారు.చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్ తిరుపతయ్య గారు మాట్లాడుతూ బాల్య వివాహలు 18 ఏళ్లలోపు పిల్లలతో జరిగే ఏదైనా అధికారిక వివాహం లేదా అనధికారిక కలయికను యునిసెఫ్ బాల్య వివాహంగా నిర్వచిస్తుంది అన్నారు.ప్రపంచవ్యాప్తంగా, సుమారుగా ప్రతి ఐదు గురు బాలికలలో ఒకరు 18 ఏళ్ల నిండకముందే వివాహంచేసుకుంటున్నారు. లింగ అసమానత, పేదరికం సామాజిక కట్టుబాట్ల కారణంగా, ఇది బాలికలపై అసమానంగా ప్రభావం చూపుతుంది అన్నారు. బాల కార్మికు లు-బాల కార్మికత అంటే పిల్లల బాల్యాన్ని, వారి సామర్థ్యాన్ని, గౌరవాన్ని హరించే పని. ఇది మాన సికంగా, శారీరకంగా, సామాజికంగా లేదా నైతికంగాప్రమాదకరమైనది వారి చదువుకు నేరుగా ఆటంకం కలిగించేది అని తెలిపారు.పిల్లలు చెడు స్పర్శకు గురైనప్పుడు, “వద్దు అని చెప్పండి, అక్కడి నుండి వెళ్ళిపోండి, నమ్మకమైన పెద్దవారికి చెప్పండి” అని ఉపాధ్యా యులకు బోధించాలని కోరారు. వాట్సాప్ ద్వారా పంపబడిన నకిలీ యాప్‌లు లేదా ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఇవి మీ ఫోన్‌ను హ్యాక్ చేయడానికి డేటాను దొంగిలించడానికి మాల్వే ర్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయ న్నారు.ఎస్సై మహేశ్వరి మాట్లాడుతూ పెట్టుబడి ఉద్యోగ మోసాలు,ఫిషింగ్ ఓ టి పి మోసాలు పలు మోసాలు గురించి తెలుపు తూ సురక్షితంగా ఉండటం ఎలా ఓటిపిలు లేదా పిన్ లను ఎప్పుడూ పంచుకో వద్దున్నారు.వాట్సాప్ ,ఎస్ ఎన్ ఎస్ లో పంపిన ధృవీకరించని లింక్‌లను క్లిక్ చేయవద్దు ఒకవేళ స్నేహి తుడు, కుటుంబ సభ్యుడు లేదా బాస్ ఆన్‌లైన్‌లో అత్యవసరంగా డబ్బు అడిగితే, ముందుగా నిర్ధారించుకోవడానికి వారికి నేరుగా కాల్ చేయండని సూచించారు. మీరు మోసపోతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు డయల్ చేయండి లేదా అధికారిక జాతీ6య సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఈ సంఘటనను నివేదిం చండి అని విద్యార్థులకు తెలిపారు. మీకు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే ప్రతి విద్యార్థితో ఉండవ లసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 - చైల్డ్ హెల్ప్‌లైన్, 181 - మహిళా హెల్ప్‌లైన్, 15100 - చీూూూ ఉచిత న్యాయ సహాయం, 112 - అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు అదేవి దంగా మీ తల్లితండ్రులకు కచ్చితంగా తెలుపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ అనిత సిబ్బంది పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:8.సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సాయి మనోజ్

## రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు




**నారాయణపేట సెప్టెంబర్ 19 :** రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవంతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 12న నిర్వహించనున్న నాలుగోవ జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్ఆదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,552 కేసులను పరిష్కరించి, నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 23వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత సిబ్బందిని అభినందించారు. డిసెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయిలబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్బీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యధావిధిగా కొనసాగించాలని తెలిపారు మరియు వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్, సఖికేంద్రాల సిబ్బందితో మాట్లాడుతూ పోక్సో కేసుల్లో తప్ప నిసరి నివేదికలు, బాధితుల గుర్తింపు రక్షణ, ఫాస్ట్ ట్రయల్స్ తదితర అంశాలను అడిగి తెలుసు కున్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ప్రియాంక, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డాక్టర్ వినీత్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి వింధ్యానాయక్, డీస్పీ లింగయ్య, రెవిన్యూ డివిషనల్ ఆఫీసర్ రమేష్ , డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రషీద్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా, వన్ స్టాప్ సఖి సెంటర్ కోఆర్డినేటర్ క్రాంతి రేఖ, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అనిత, మరియు పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి

## నార్సింగి సర్కిల్ కార్యాలయాన్ని తరలించే ప్రతిపాదనను విరమించుకోవాలి

నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



గండిపేట్, సెప్టెంబర్ 19 లోకల్ గైడ్: నార్సింగి సర్కిల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని మణికొండ కు తరలించే ప్రతిపాదన ను వెంటనే విరమించుకోవాలని నార్సింగి సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఉన్నత అధికారులను కోరారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి నార్సింగి సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న దోమల నివారణ చర్యలు, దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులను సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఉన్నత అధికారులకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్యాలయాన్ని నార్సింగ్ నుంచి మణికొండ కు తరలిస్తే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్, మియా ఖాన్ గడ్డ, జన్వాడ మీర్జాగూడ వట్టినాగులపల్లి వంటి గ్రామాల ప్రజలు సర్కిల్ కార్యాలయానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. నార్సింగి లో సర్కిల్ కార్యాలయం ఉండడం ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నార్సింగి లో ఇప్పటికే విద్యుత్ శాఖ, జలమండలి, పోలీస్ స్టేషన్, ఏసీపి కార్యాలయం, గ్రామీణ ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వంటి ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం ద్వారా ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉందని గుర్తు చేశారు. సర్కిల్ కార్యాలయం నార్సింగ్ లోని కొనసాగితే ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలు ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. మణికొండలో ఇప్పటికే ఎక్కువ జనసంద్రత ట్రాఫిక్ సమస్యలు ఉన్న నేపథ్యంలో అక్కడి రవాణా కార్యాలయాన్ని తరలిస్తే ప్రజలకు మరిన్ని ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు ప్రజలు సమస్యలను పరిగణన లోనికి తీసుకొని కార్యాలయ తరలింపు ప్రతిపాదన పునః పరిశీలించి నార్సింగ్ లోనే కొనసాగించాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి కి వినతి పత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, పెద్దపులి కిషన్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, చిరంజీవి, సతీష్, మహిపాల్, శ్రీకాంత్ రెడ్డి, పి శంకర్, పి రవీందర్, వై ప్రకాష్, రజనీకాంత్, శ్రీనివాస్, పసుల మహేందర్, వంశీ, ముస్కూరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

## పింఛన్ దరఖాస్తులపై సర్పంచ్ రంజిత్ పర్యవేక్షణ

గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లిలో 20 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన..

దగ్గరుండి పర్యవేక్షించిన సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి గ్రామాల్లో వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో అధికారులు ఫిజికల్ వెరిఫికేషన్ చేశారు. మొత్తం 22 దరఖాస్తుల్లో 20 మంది దరఖాస్తుదారులు అందుబాటులో ఉండగా, వారి వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరో ఇద్దరు అందుబాటులో లేకపోవడంతో వారి దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ వెరిఫికేషన్ ప్రక్రియను గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు. దరఖాస్తుదారుల వివరాలు, అర్హతలను పరిశీలించి ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులతో సమన్వయం చేశారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా పారదర్శకంగా పరిశీలన జరగాలని సర్పంచ్ రంజిత్ కుమార్ సూచించారు. గ్రామాల్లో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా పంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, పంచాయతీ సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు..



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి పట్టణంలోని 28వ వార్డులో హజ్రత్ బిస్మిల్ల షా బాబా 55వ ఉర్సు ఉత్సవాలకు కాంగ్రెస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేసి కమిటీ సభ్యుల సేవలను అభినందించారు.అనంతరం ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు మోహిన్ బాబా,ఖాజా సులేమాన్,హఫీజ్ మీరబ్బు ఖాద్రి,అలీ,27వ వార్డు కౌన్సిలర్ బేతి శ్రావణ్,నాయకులు గద్దల కుమార్,రాస బత్తుల వెంకటి,పల్లపు వెంకటేష్,కె రాజేష్,వాజీద్,అబ్దుల్ ఖలీల్,సాయి కుమార్,మొండి,రాజేశం,మురళి,శ్రీకాంత్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి..



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జూన్ బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు,పెండింగ్ కేసుల పురోగతి,సిబ్బంది పనితీరు,శాంతిభద్రతల పరిస్థితులను పరిశీలించి,కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ లో సకాలంలో నమోదు చేయాలని,సాక్ష్యాధారాలను డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలని సిఐ కె శ్రీనివాసరావు కు సూచించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు ప్రజలకు సత్వర,పారదర్శక నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని,స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.మహిళలు,పిల్లల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత,ప్రజలతో సత్సంబంధాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్



**వరంగల్/ నల్లబెల్లి లోకల్ గైడ్ సెప్టెంబర్ 19:** నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను, శనిగారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్.. వారి లెక్కల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు గణితంలోని వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి, వారు సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠ్యాంశాలపై అవగాహనను పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలి

పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్

కళాశాల ప్రిన్సిపల్ మాధవీలత




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్) :** విద్యార్థులుచదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవీలత సూచించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల సందర్భంగా వారు మాట్లాడారు.జోన్ పరిధిలోని నాలుగు మండలాల నుంచి బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొని వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ అక్కపాక సురేష్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతోపాటు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వంతోపాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.అనంతరం వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో విజయం సాధించిన క్రీడాకారులకు డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ప్రిన్సిపల్ మాధవీలత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ తాంద్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

28,29,30 తేదీలలో హనుమకొండలో వార్షికోత్సవ వేడుకలు

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్19(లోకల్ గైడ్ న్యూస్) :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఏర్పాటై 90 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, హనుమకొండ వేదికగా సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఘనమైన రాష్ట్ర స్థాయి వార్షికోత్సవ వేడుకలను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు కోరారు.శనివారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏదునూరి వెంకట్రాజం అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హనుమకొండ వేదికగా రాష్ట్ర స్థాయి ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.దేశంలో విద్యార్థి హక్కులు, ఉచిత-నాణ్యమైన విద్య, నిరుద్యోగ నిర్మూలన, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్ చరిత్రలో ఈ 90వ వార్షికోత్సవం ఎంతో చారిత్రాత్మకమైనదని తెలిపారు. విద్యార్థులు, యువకులు, ప్రగతిశీల వాదులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.రాష్ట్ర, జాతీయ నాయకులు ఈ వేడుకలకు హాజరై దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు కర్రె బిక్షపతి, సిరబోయిన కరుణాకర్, తోట బిక్షపతి,ఆదరి శ్రీనివాస్,మద్దెల ఎల్లేష్, ఉట్కూరు రాములు,కర్రె లక్ష్మణ్,బత్తిని సదానందం,ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్,హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,ఉట్కూరు ప్రణీత్ గౌడ్ ,భాష బోయిన సంతోష్, దిడ్డి పార్థసారథి, ల్యాదెల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ 90 వార్షికోత్సవాల స్ఫూర్తి బ్యానర్ ను జాతీయ మాజీ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.

## ఎంపీ ఎమ్మెల్యే రాజకీయ ప్రచారాన్ని పరిమితం కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలి...

జోగు రామన్న....



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** ఆదిలాబాద్: బీజేపీ నాయకులు రోజురోజుకు విభిన్న తరహాలో వ్యవహరిస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మోసం చేయగలిగామణి, ఇక రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని కూడా రాజకీయాలకు ఉపయోగించుకునే స్థాయికి వారి వ్యవహార శైలి చేరిందనీ మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై జోగు రామన్న విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు రాజకీయ ప్రయోజనాల కోసం ఆలోచించడం మానుకుని ఆదిలాబాద్ అభివృద్ధిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లకుండా కేవలం కమిషన్లకు సంబంధించిన పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలను ఆయన చేశారు.రైల్వే పనులపై సమాధానం చెప్పాలిఆదిలాబాద్--ఆర్మూర్ రైల్వే లైన్‌తో పాటు జైనథ్, బేల ప్రాంతాల ప్రజలు ఎదురుచూస్తున్న రైల్వే పనులపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జోగు రామన్న ప్రశ్నించారు. ఆదిలాబాద్‌కు రావాల్సిన రైల్వే ఫిట్‌లైన్ పనులు మహారాష్ట్రకు తరలిపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌ను అమృత్ 2.0 పథకం కింద అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశించారని, అయితే ఇప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై ఎంపీ, ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభమైతే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.గతంలో స్థానిక ఎంపీ నగేష్ ఆదిలాబాద్--ఆర్మూర్ రైల్వే లైన్ మంజూరులో బీఆర్ఎస్ పార్టీ వాటా లేదని మీడియా సమావేశంలో పేర్కొన్న విషయాన్ని జోగు రామన్న గుర్తుచేశారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, స్థానికంగా బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నప్పటికీ పనులు ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్నించారు. కేంద్రంలో డబల్ ఇంజన్ సర్కార్ ఉన్న , అదిలాబాదులో బిజెపి ఎంపీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ పనులకు ఎవరు అడ్డుగా ఉన్నారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఇకనైనా మోసపూరిత మాటలను పక్కనపెట్టి ఆదిలాబాద్ అభివృద్ధికి కృషి చేయాలని జోగు రామన్న సూచించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అజయ్ చందాల, రాజన్న, సేవ్వా జగదీష్, దమ్మపాల్, కొండ గణేష్, పండ్ల శ్రీనివాస్, బొట్టు రమేష్, మహేష్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రీ-సర్వేపై గ్రామస్థులకు అవగాహన కల్పించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట/నల్లబెల్లి లోకల్ గైడ్ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామంలో శుక్రవారం భూభారతి రీ-సర్వేపై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ-సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదు విధానం, సర్వే సమయంలో భూ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రీ-సర్వే ద్వారా కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై గ్రామస్థులకు వివరంగా అవగాహన కల్పించారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం, రికార్డులలో పారదర్శకత కోసమే రీ-సర్వే చేపడుతున్నామని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియలో ప్రతి రైతు, భూ యజమాని తప్పనిసరిగా సహకరించాలని, తమ భూములకు సంబంధించిన పట్టా, ఆధార్, ఇతర వివరాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.తమ భూ వివరాల్లో ఏవైనా తేడాలు, అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సర్వే బృందం లేదా సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఈ గ్రామ సభలో నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, ఏడీ సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణా, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అమ్మ' పేరుతో మొక్క.. ఎంపీడీఓ పిలుపు!

విద్యార్థుల చేత మొక్కలు నాటించిన ఎంపీడీఓ పద్మ...పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచన



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** 'ఏక్ పెడ్ మాకే నామ్' కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలంలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. పద్మ శ్రీకారం చుట్టారు. కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, స్థానిక సర్పంచ్ టోనీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి తన అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ఎంపీడీఓ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ ఒక్కొక్క మొక్కను అందజేసి, వాటిని నాటడంతో పాటు నిరంతరం సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎంపీడీఓ పద్మ పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పచ్చదనం, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సింగరేణి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 'అమ్మ పేరుతో ఒక మొక్క' అనే కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించడంతో పాటు పచ్చదనం విస్తరణకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ టోనీ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపీవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కారేపల్లి పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల బస్టాండ్ పునరుద్ధరణకు చర్యలు..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల పట్టణ ప్రజలు,ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని మంచిర్యాల బస్టాండ్ పునరుద్ధరణ పనులపై మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులతో కలిసి శనివారం బస్టాండ్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు,సౌకర్యాలు,పునరుద్ధరణ పనులపై అధికారులతో చర్చించి,ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతు మంచిర్యాలలో దాదాపు 20కోట్ల రూపాయలతో ఆధునీకరణ బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.జిల్లా నలుమూలలనుండి అదేవిధంగా రాష్టం వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల సౌకర్యం బస్టాండ్ ను ఆధునికరించి అన్ని హంగులతో అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ రాజశేఖర్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,మున్సిపల్ అధికారులు,పలువురు కార్పొరేటర్లు,నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి...

కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన...




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల పట్టణంలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలో మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎండి హన్నన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రతపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించి పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్,సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించడం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం,నిర్ణీత వేగ పరిమితిలో వాహనాలు నడపడం,వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకపోవడం వంటి నిబంధనలను వివరించారు.అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాలు,వాటి ప్రభావాలపై అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,రోడ్డు భద్రతపై విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు,స్నేహితులు,సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ముఖ్యంగా యువత వాహనాలు నడిపేటప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,తమ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు రోడ్డు భద్రతకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.విద్యార్థుల్లో చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## GO118 ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ధ్రువపత్రాల పంపిణీ

సరూర్‌నగర్ స్టేడియంలో లబ్ధిదారులకు అందజేసిన మంత్రులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 19:** +ూ 118 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించిన ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ధ్రువపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్‌లో పచ్చదనానికి శ్రీకారం!

సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో 'ఏక్ పేడ్ మా కె నామ్'.. విద్యార్థులతో మొక్కలు నాటించి పర్యావరణంపై అవగాహన



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) :** పచ్చని పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే సందేశంతో కారేపల్లి మాంటిస్సోరి స్కూల్‌లో 'ఏక్ పేడ్ మా కె నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), పాఠశాల ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మొక్కలు నాటించి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి వృక్షాలుగా ఎదిగేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. చిన్ననాటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించుకోవాలని తెలిపారు. "ఒక్క మొక్క -- ఎన్నో ప్రయోజనాలు.. మొక్కను నాటుదాం.. మన భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాటిన మొక్కలను సంరక్షిస్తామని పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఐ నల్గొండలో స్వచ్ఛతా హి సేవా

-- 2026 లో భాగంగా పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శిబిరం.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** "స్వచ్ఛతలో భాగస్వామ్యం -- స్వచ్ఛ భారత్, వికసిత భారత్" అనే థీమ్‌తో స్వచ్ఛతయె సేవ --2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎఫ్‌సీఐ నల్గొండ డివిజనల్ కార్యాలయం/బీఎస్‌సీ నల్గొండలో పారిశుధ్య కార్మికులు , వారి కుటుంబ సభ్యుల కోసం నల్గొండ రివర్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులు డా. కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సంస్థ డివిజనల్ మేనేజర్ సుధీన్ కుమార్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ శిబిరంలో పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. అవసరమైన వైద్య సూచనలు, ఆరోగ్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కృష్ణమూర్తి , రత్న స్వప్న , ఏడుకొండలు , రాకేష్ , ఉద్యోగులు బాబీ నాయక్, క్రాంతి, సతీష్ రెడ్డి , రాఘవేంద్ర , జనార్దన్ , అజయ్ , రాజు , హమాలీల ప్రతినిధి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మహబూబాబాద్ లో ఘనంగా "స్లైస్ ఓ మంచ్" ఫ్రూట్ ఫెస్టివల్



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 19 :** మహబూబాబాద్ గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మహబూబాబాద్ లో "స్లైస్ ఓ మంచ్" ఫ్రూట్ ఫెస్టివల్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రాథమిక తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు అరటి, ద్రాక్ష, యాపిల్, పైనాపిల్, మామిడి, పుచ్చకాయ, నారింజ వంటి వివిధ రకాల పండ్లను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, చిన్నారులు పండ్ల రూపంలో రంగురంగుల వేషధారణలో రావడం. వారు చాలా ముద్దుగా, ఆకర్షణీయంగా కనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్లు పిల్లలకు మన జీవితంలో పండ్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతిరోజూ పండ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని, శరీరానికి కావాల్సిన విటమిన్లు, శక్తి లభిస్తాయని, రోగాల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. పండ్లు సహజమైనవి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండి, పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలపై మంచి అవగాహన పొందారు. చివరిగా, ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ అభినందించారు.

గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, మహబూబాబాద్.

## నెల రోజుల్లోపు సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య

**డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత హామీ..**

**స్థలంతోపాటు రూ.10 లక్షలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల డిమాండ్**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వారం రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత తెలిపారు. రెండో రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. తన హయాంలో 113 మంది జర్నలిస్టుల కోసం నాలుగు ఎకరాల స్థలం కేటాయించి, ప్లాట్ల విభజన పూర్తిచేశామని తెలిపారు. ఎన్నికల కారణంగా పట్టాల పంపిణీ నిలిచిపోయిందని పేర్కొన్నారు. సిద్ధంగా ఉన్న ప్లాట్లకు పట్టాలు పంపిణీ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కొనసాగుతున్న దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నాయకులు దండంపెల్లి సత్తయ్య, పాలడుగు నాగార్జున సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి, నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు




**ఖమ్మం: లోకల్ గైడ్:** ఖమ్మం: నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి . ఈ కార్యక్రమానికి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ శ్రీ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి , సంప్రదాయాలను కూడా అలవర్చుకోవాలని సూచించారు . వినాయకుడు జ్ఞానానికి , విజయానికి ప్రతీక అని , విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.యస్ రాంకీ , ఆర్.ఐ క్రాంతి కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ జి.నవీన్ కుమార్ , ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు . గణపతి మండపాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తిమయ వాతావరణంలో పూజలు నిర్వహించారు . చివరిగా అందరూ గణపతి బప్పా మోరియా నినాదాలతో స్వామివారి ఆశీస్సులు పొందారు . విద్యార్థుల విద్యాభివృద్ధి , సంస్థ ప్రగతి మరియు సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .

# జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే శరణ్యం

ఈ నెల 28న అశ్వారావుపేటలో టీజెఎంయు ప్రథమ మహాసభ

కరపత్రాలు ఆవిష్కరించిన నాయకులు

ముఖ్య అతిథులుగా రాష్ట్ర నేతలు హాజరు

పాత్రికేయులు తరలిరావాలని పిలుపు



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కలమెత్తి పోరాడే జర్నలిస్టులు, నేడు తమ మనుగడ కోసమే పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయరాఘవేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 28వ తేదీ (సోమవారం) ఉదయం 11:00 గంటలకు స్థానిక కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్ యాదవ్ హాజరవుతున్న ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన ప్రచార కరపత్రాలను యూనియన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

అవకాశాలు లేక.. రక్షణ కరువై..

యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇనపనూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయరాఘవేంద్ర మాట్లాడుతూ, సమాజ రక్షణలో అహర్నిశలు ముందుండే జర్నలిస్టులకు నేడు వృత్తి భద్రత, ఆరోగ్య రక్షణ కరువైందని తెలిపారు. సొంత గూడు లేక ఎంతో మంది పాత్రికేయులు అద్దె ఇళ్లలోనే జీవితాలను వెళ్లదీస్తున్నారని చెప్పారు. వార్తా సేకరణ రంగంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విలేకరులపై బెదిరింపులు, అక్రమ కేసులు నిత్యకృత్యంగా మారడం అత్యంత విచారకరమన్నారు.

భేదాలు వీడి.. ఏకతాటిపైకి రండి

రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి, మన హక్కుల సాధనకు వర్కింగ్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. మన సమస్యలను మనమే గొంతెత్తి చాటాలని, ఇందుకోసం ఈనెల 28న నిర్వహించే మహాసభలు వేదిక కానున్నాయని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పాత్రికేయ మిత్రులందరు ఆహ్వానితులేనని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో యూనియన్ ముఖ్య నాయకులు నూనె హనుమంతరావు, పెనుగొండ సత్యనారాయణ, నార్లపాటి సుబ్బారావు, బి రాము, మద్దు రవి కుమార్, దాది చంటి, ముల్లగిరి రమేష్, ముళ్లగిరి విజయ్, రాయల పోలయ్య, సలార్, గణేష్, కార్యవర్గ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో భోజనం చేయాలి.

వసతి గృహాల నిర్వహణపై నివేదికలు వెంటనే ఇవ్వాలి.

(126) సంక్షేమ వసతి గృహాలపై సుదీర్ఘ సమీక్షా సమావేశం.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



**లోకల్ గైడ్ సెప్టెంబర్.19మహబూబాబాద్. :** శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, మౌలిక వసతులు మరియు విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నాణ్యమైన భోజనం ఌ మెనూ అమలు ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రోజూ విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన మరియు పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని విభాగాలకు సంబంధించిన (126) సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, అన్ని మౌలిక వసతులు, మైనర్ రిపేర్లు, డైనింగ్, స్టడీ, డైట్ మెనో, ఫిర్యాదుల బాక్స్ ల నిర్వహణ, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. వంట సిబ్బంది ఫిట్‌నెస్: కిచెన్/వంట సిబ్బందికి క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు (వీవఌఅఝ్రీ జుఇఖుఎఅఆఫ్‌అశీఅం) నిర్వహించాలని స్పష్టం చేశారు. "ప్రజా పాలన - సంక్షేమ వారోత్సవాలు / యాక్షన్ ప్లాన్" లో భాగంగా ప్రతి వారం పారిశుధ్యం, హాస్టల్ గదుల శుభ్రత, వాష్‌రూమ్‌ల నిర్వహణ మరియు చిన్నచిన్న మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బియ్యం, నిత్యావసర సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్‌లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పెట్టెలు (జశీఎజూశ్రీఖఅత్ దీశీఇవం): విద్యార్థులు తమ సమస్యలు, సూచనలను నిర్భయంగా తెలిపేందుకు ప్రతీ వసతి గృహంలో తప్పనిసరిగా ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడానికి అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. సమగ్ర వికాసం (రాజూశీతీం ఌ ప్రాప్తఎంఅఝ్రీ వీవ ఝ్రీ ఐవజవశ్రీశీజూఎవత్) కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యార్థులలో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కోసం ఆటలు, వ్యాయామం మరియు ఇతర మానసిక వికాస కార్య క్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వార్డెన్లు, సంక్షేమ అధికారులు హాస్టళ్లలోనే అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కలెక్టర్ స్వయంగా హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ, అక్కడ లభిస్తున్న సదుపాయాలను నేరుగా సమీక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఇంచార్జ్ మైనార్టీ అధికారిని నాగలక్ష్మి, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డిసిఓలు, ఆర్సిఓలు, గాయత్రి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో గోల్డ్ లోన్ మాఫియా

నమ్మకమే పెట్టుబడిగా కోట్లలో మాయాజాలం!

బ్యాంకు ఏజెంట్ల అవతారంలో ముఠా మోసాలు

ఐదు లక్షల బంగారంపై పది లక్షల రుణం స్వాహా

సామాన్యుడికి నిరీక్షణ.. బడాబాబులకు విముక్తి

రూ.35 లక్షల వ్యవహారంపై పోలీసు విచారణకు డిమాండ్







**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** కష్టకాలంలో ఆదుకుంటుందని దాచుకున్న పసిడి సామాన్యుడి చేతికి దక్కకుండా పోతోంది. పరిచయాలు, నమ్మకాన్నే పెట్టుబడిగా మార్చుకుని అశ్వారావుపేట కేంద్రంగా సాగుతున్న ప్రైవేటు బ్యాంకులు, గోల్డ్ ఫైనాన్స్ ముఠా బాగోతం ఒక్కొక్కటిగా వెలుగుచూస్తోంది. అమాయకుల బంగారాన్ని తక్కువ మొత్తానికి తాకట్టు పెడతామని చెప్పి, బ్యాంకుల వద్ద రెట్టింపు రుణాలు కాజేసి లక్షలాది రూపాయలు స్వాహా చేసిన వ్యవహారం స్థానికంగా తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.

నమ్మించి నిలువునా ముంచేశారు!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో స్థానికులకు సుపరిచితుడైన సుబ్బు అనే వ్యక్తి సి ఎస్ బి బ్యాంక్ లేదా ఫైనాన్స్ సంస్థలో సి ఆర్ ఓ గా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకుంటూ చలామణీ అయ్యాడు. బ్యాంకు నిబంధనలు తెలియని సామాన్య, మధ్యతరగతి ప్రజలు తమ బంగారాన్ని ఆయన చేతికి అప్పగించారు. ఇక్కడే అసలు దగా మొదలైంది. బాధితుడు రూ.5 లక్షల కోసం ఇచ్చిన బంగారాన్ని బ్యాంకులో ఏకంగా రూ.10 లక్షలకు తాకట్టు పెట్టి, బాధితుడికి రూ.5 లక్షలు మాత్రమే ఇచ్చి మిగతా రూ.5 లక్షలను తన జేబులో వేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రశీదులు అడిగితే నా దగ్గరే భద్రంగా ఉన్నాయి అంటూ కాలయాపన చేయడంతో బాధితులు నేరుగా బ్యాంకును ఆశ్రయించగా అసలు బండారం బయటపడింది. తీరా చూస్తే బాధితుల బంగారం వేరే వ్యక్తుల పేర్లతో తాకట్టులో ఉండటం వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

సామాన్యుడికి పడిగాపులు.. పెద్దల బంగారం మాయం?

ఈ గోల్డ్ లోన్ స్కామ్‌లో రోజుకో కొత్త ట్విస్ట్ తెరపైకి వస్తోంది. ఓవైపు తమ బంగారం ఎక్కడుందో తెలియక, తీసుకున్న రుణానికంటే ఖాతాల్లో అదనపు బకాయిలు చూపిస్తుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. మరోవైపు తెరవెనుక జరిగిన రహస్య చర్చల ఫలితంగా కొందరు బడా వ్యక్తుల బంగారం మాత్రం చడీచప్పుడు లేకుండా విడుదలైనట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైరవీల కోసమే లక్షలాది రూపాయలు చేతులు మారాయని, పెద్దల బంగారాన్ని బ్యాంకు సిబ్బంది సహకారంతో గుట్టుచప్పుడు కాకుండా తప్పించారనే వాదనలు వినిపిస్తున్నాయి.

రూ.35 లక్షల స్వాహా.. ఒక్కడేనా, వెనుక వ్యవస్థ ఉందా?

సుమారు రూ.35 లక్షలకు పైగా సొమ్మును సొంత అవసరాల కోసం దారిమళ్లించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇంత పెద్ద ఎత్తున మోసం జరగడం ఒక్క వ్యక్తితోనే సాధ్యమా? లేక బ్యాంకు సిబ్బంది, బయటి ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారుల అండదండలు ఉన్నాయా? అన్నది ప్రధాన ప్రశ్న. అనధికారిక వ్యక్తులు ప్రజల నుంచి బంగారం తెచ్చి తాకట్టు పెడుతుంటే బ్యాంక్ యాజమాన్యం కేవైసీ ( కేవైసీ) నిబంధనలను ఎలా తుంగలో తొక్కింది? ఆభరణాలు తాకట్టు పెట్టిన వ్యక్తుల వివరాలు, రశీదులను నిబంధనల ప్రకారం ఎందుకు జారీ చేయలేదు? అనే విషయాలపై బ్యాంకు అధికారులు నోరు మెదపడం లేదు.

ఫైనాన్స్ వ్యాపారుల పాత్రపై అనుమానాలు

బ్యాంకుల నుంచి తీసుకున్న నగదు, బంగారం స్థానిక ప్రైవేటు వడ్డీ వ్యాపారులు, తాకట్టు దుకాణాల ద్వారా చేతులు మారినట్లు ప్రచారం సాగుతోంది. ఒకవేళ బ్యాంకు నుంచి మాయమైన పసిడి ఇతర ప్రైవేటు సంస్థలకు చేరితే.. ఆ లావాదేవీలు ఎవరి పేరిట జరిగాయి? రికార్డుల్లో ఎవరి పేర్లు ఉన్నాయి? అనే అంశాలను నిగ్గుతేల్చాల్సి ఉంది. దసమగ్ర దర్యాప్తు జరగాల్సిందే! ?బాధితుల ఆవేదన అరణ్యరోదనగా మారకముందే జిల్లా ఉన్నతాధికారులు, బ్యాంకింగ్ విజిలెన్స్ బృందాలు, పోలీసులు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉంది. కేవలం ఒకరిద్దరిపై నెపం నెట్టి అసలు సూత్రధారులు తప్పించుకోకుండా, బ్యాంకు రికార్డులను, సీసీటీవీ ఫుటేజీలను, కాల్ డేటాను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## ధశీసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనం కు ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు

వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్,



**ఖమ్మం, సెప్టెంబరు - 19: లోకల్ గైడ్ :** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, .అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499